మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY


సంపుటి 10 | సంచిక 45 | కర్నూలు | ఆదివారం 09 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

## మహిళా గౌరవాన్ని మరింత పెంచుతాం : సీఎం చంద్రబాబు



ప్రకాశం, మార్చి 8(శ్రీచక్ర) : ఆడబిడ్డలు అభివృద్ధిలో భాగస్వామ్యం కాకపోతే చులకనగా చూసే అవకాశం ఉంటుందని.. ఆర్థికంగా సమాజంలో పైకి వచ్చేందుకు, ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో సీఎం మాట్లాడుతూ.. పొదుపు ఉద్యమంతో ప్రారంభించానన్నారు. గతంలో ఎన్నో మీటింగ్ పెట్టి మహిళలతో మాట్లాడేవాడినని చెప్పారు. పొదుపు వల్ల మహిళలు.. తమ పిల్లలను చదివించుకుంటున్నారని, చిన్న వ్యాపారాలు పెట్టుకుంటున్నారన్నారు. మహిళల గౌరవం పెరిగిందన్నారు. ఇంట్లో వారు మహిళలను గౌరవిస్తున్నారంటే ఆనాడు తాను ఆలోచించిన విధానమే కారణమన్నారు. మహిళలను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తానన్నారు. మహిళలు తమ ఊర్లోనే కూర్చుని డబ్బులు సంపాదించే విధానానికి శ్రీకారం చుడతానన్నారు. డ్వాక్రా సంఘాలు, మెప్మా సంఘాల వారికి మెరుగైన జీవన ప్రమాణాలు ఇచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. అందుకు మహిళలు సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఆడబిడ్డల కష్టం తీర్చేందుకు దీపం పథకం తీసుకొచ్చామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత తమదన్నారు. వైసీపీ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.' నా కుటుంబంతో పాటు వ్యాపారంలో భువనేశ్వరి పాత్ర కీలకం. హెరిటేజ్ సంస్థ ని భువనేశ్వరి డెవలప్ చేశారు. నా తల్లి పడిన ఇబ్బందులు మహిళలు పడకూడదనే దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశా. ఆడబిడ్డల భద్రత కోసం ప్రత్యేకంగా యాప్ తీసుకువచ్చాం. ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్. అదే మీకు చివరి రోజు అవుతుంది. గంజాయి, డ్రగ్స్ తాగి ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం. గత ఐదేళ్లు మహిళలు స్వేచ్ఛగా మాట్లాడిన పరిస్థితి లేదు. మహిళలను బలవంతంగా మీటింగ్‌కు తీసుకువచ్చి బయటకు వెళ్ళకుండా చుట్టూ గుంటలు తీసేవాళ్ళు. మహిళలు ఇంటి నుంచి పని చేసేందుకు గ్రామాల్లో వర్క్ స్టేషన్లు పెడతాం. కంపెనీలు తీసుకువచ్చే బాధ్యత నాది... పని చేసే విధానం మీది' అని చెప్పుకొచ్చారు.

## ఈ ప్రపంచంలో అత్యంత సంపన్నుడను నేనే..

### మహిళా దినోత్సవంలో మోదీ



నవ్‌సరి(శ్రీచక్ర) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళందరికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళాభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, ఆడకూతుళ్ల ఆశీస్సులు తన లైఫ్ అకౌంట్‌లోకి వచ్చిచేరాయని, నిరంతరం వారి ఆశీస్సులు పెరుగూతునే ఉన్నాయని, ప్రపంచంలో తనకంటే ధనవంతుడు మరొకరు లేరని మోదీ అన్నారు. మహిళా దినోత్సవంలో భాగంగా గుజరాత్ లోని నవసరి జిల్లాలో జి-సఫల్, జి-మిత్రతో సహా పలు పథకాలను ప్రధాని ప్రారంభించారు. లఖ్‌పతి దీదీలతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, మహిళా దినోత్సవం రోజు గుజరాత్ సఫల్, గుజరాత్ మిత్రా పథకాలను ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. అనేక పథకాల సొమ్మును నేరుగా బ్యాంక్ అకౌంట్లలోకే బదిలీ చేస్తున్నామన్నారు. "ఈరోజు నారీలోకానికి అంకితమైన రోజు. మహిళల నుంచి స్ఫూర్తి పొందాల్సిన రోజు. వారి నుంచి ఎంతోకొంత నేర్చుకోవాల్సిన రోజు. ఈరోజు నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడనని గర్వంగా చెప్పుకుంటున్నాను. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, ఆడకూతుళ్లు నిరంతరం ఆశీస్సులు అందజేస్తున్నారు. నాకంటే సంపన్నుడు ఈ ప్రపంచంలోనే లేరు" అని మహిళల హర్షధ్వానాల మధ్య మోదీ చెప్పారు. ఐదుగురు లఖ్‌పత్ దీదీలను లఖ్‌పతి దీదీ సర్టిఫికెట్లను మోదీ ప్రదానం చేశారు. ప్రధానమంత్రి ఈ సందర్భంగా జి-సఫల్ (జీవనోపాధిని పెంచే అంత్యోదయ కుటుంబాల కోసం గుజరాత్ పథకం), జి-మిత్ర పథకాలను ప్రారంభించారు. జి-మిత్ర పథకం కింద గ్రామీణ జీవనోపాధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పని చేస్తున్న స్టార్టప్‌లకు ఆర్థక సాయం అందిస్తారు. జీ-సఫల్ పథకం కింద అంత్యోదయ కుటుంబాలకు చెందిన ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఆర్థిక సాయం, వ్యవస్థాపక శిక్షణ అందిస్తారు.

## తగ్గేదేలే.. ఇండియా టుడే కాంక్లేవ్‌లో మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు..



ఢిల్లీ:(శ్రీచక్ర) మనమిత్ర పథకం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు. ఇవాళ(శనివారం) ఢిల్లీలో ఇండియా టుడే కాంక్లేవ్‌లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహదపడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మనని చప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మైయింటైయిన్ చేస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు. హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తుచేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ ఇండియా గెలుస్తుందని మంత్రి నారా లోకేష్ ఆశాభవం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను తాము ఎలా ఉల్లంఘిస్తామని ప్రశ్నించారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## డ్వాక్రా సంఘాల వల్ల మహిళల్లో చైతన్యం: మంత్రి అచ్చెన్నాయుడు




అంబేద్కర్ కోనసీమ(అమలాపురం):మార్చి08 (శ్రీచక్ర) డ్వాక్రా సంఘాలు ఏర్పా టు చేయడం వల్ల మహిళల్లో చైతన్యం వచ్చిందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మహిళలకు డ్వాక్రా సంఘాలను చంద్రబాబు ప్రవేశపెట్టిన్నప్పుడు అందరూ విమర్శించారని అన్నారు. ఇవాళ(శనివారం) అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... మహిళలు జీవితాంతం గుర్తుపె ట్టుకోవలసిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. ఈరోజు ఏపీలో పండగ వాతావరణం ఏర్పడిందని చెప్పారు. దేశంలోనే ఈ ప్రాంతానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని.. అది డొక్కా సీతమ్మ వల్ల వచ్చిందని గుర్తుచేశారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఏదిగే విధంగా కుటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ పథకాల ద్వారా 12 లక్షల మంది మహిళలకు రూ.4 వేల కోట్లు ఆర్థిక సహాయం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. యువనాయికుడు లోకేష్ నాయకత్వంలో వాట్సాప్ గవర్నెన్స్ వచ్చిందని ఉద్ఘాటించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాట్సాప్ ద్వారానే 200 ప్రభుత్వ సేవలు ప్రజలు వినియోగించుకుంటున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## అధికారం కోల్పోయి 30 ఏళ్లయింది: రాహుల్ గాంధీ



అహ్మదాబాద్: మార్చి08 (శ్రీచక్ర) కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓట్లు అడిగే ముందు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆ పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో శనివారంనాడు నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దాదాపు 30 ఏళ్లుగా మనం గుజరాత్‌లో అధికారానికి దూరంగా ఉండిపోయామని అన్నారు."నేను ఇక్కడికి ఎప్పుడు వచ్చినా 2007, 2012, 2017, 2022, 2027..అంటూ ఎన్నికలపైనే చర్చలు జరుగుతున్నాయి. అసలు ప్రశ్న ఎన్నికలు కాదు. మనం మన బాధ్యతలను నిర్వర్తించనంత వరకూ గుజరాత్ ప్రజలు మనను గెలిపించరు. బాధ్యతలు సక్రమంగా నిర్వహించనంత వరకూ మాకు అధికారం ఇమ్మని ప్రజలను అడగలేం. ఆ పని మనం చేయగలిగితే గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలడతారని నేను కచ్చితంగా చెప్పగలను" అని రాహుల్ అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గుజరాత్ కీలక పాత్ర వహించిన విషయాన్ని రాహుల్ గుర్తు చేశారు. "బ్రిటిష్ వారిని కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు నాయకత్వం కోసం ఎదురుచూశాం. ఓవైపు బ్రిటిష్ వారు, వారిని ఎదుర్కొనేందుకు దేశం తరపున కాంగ్రెస్ పార్టీ నిలిచింది. నాయకుడు లేడు. అప్పుడు నాయకుడు ఎక్కడి నుంచి వచ్చాడు? దక్షిణాఫ్రికా నుంచి వచ్చాడు. ఆయనే మహాత్మాగాంధీ. గాంధీని మనకు ఎవరు ఇచ్చారు? దక్షిణాఫ్రికా కాదు, గుజరాత్. కాంగ్రెస్ పార్టీకి ఒరిజనల్ నాయకత్వాన్ని గుజరాత్ ఇచ్చింది. ఆ నాయకత్వమే మనకు, దేశానికి, గుజరాత్‌కు దిశానిర్దేశం చేసింది. గాంధీ లేకుండా కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తేగలిగి ఉండేది కాదు" అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్‌కు ఉన్న ఐదుగురు పెద్ద నేతల్లో ఇద్దరు నేతలను గుజరాత్ ఇచ్చిందని చెప్పారు. గుజరాత్‌కు సరైన మార్గం చూపగలిగినప్పుడే కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రజల అభిమానం చూరగొంటుందని రాహుల్ అన్నారు. గత 30 ఏళ్లుగా గుజరాత్ ప్రజల అంచనాలకు అనుగుణంగా పార్టీ కానీ, పీసీసీ అధ్యక్షుడు కానీ, ఇన్‌చార్జులు కానీ. చివరకు తాను కానీ బాధ్యతలు నిర్వహించలేకపోయినట్టు చెప్పారు. గుజరాత్ ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ, చిన్న వర్తకులు, చిన్న-మధ్యతరహా వ్యాపారాలు గుజరాత్‌కు వెన్నెముక అని, వారు తీవ్ర ఇక్కట్లలో ఉన్నారని, కొత్త విజన్ కోసం రైతులు ఆవేదనతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తగిన విజన్ అందించగలదని, కానీ మొదట సంస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం మనకు ఉందని రాహుల్ అన్నారు. గుజరాత్‌లో విపక్ష కాంగ్రెస్ పార్టీకి 40 శాతం ఓటింగ్ షేర్ ఉందని, గెలవడానికి కేవలం మరో 5 శాతం ఓటింగ్ షేర్ అవసరమని రాహుల్ అన్నారు. తెలంగాణలో పార్టీ 22 శాతం ఓటింగ్ షేర్ పెంచుకుందని, ఇక్కడ (గుజరాత్)కూడా ఆ పని చేయవచ్చని, అయితే పార్టీని ప్రక్షాళన (ఫిల్టర్) చేయకుండా అది సాధ్యం కాదని తెలిపారు. పార్టీ కార్యకర్తలు తిరిగి ప్రజలకు చేరువై వారికి భరోసాగా నిలవాలని అన్నారు. కార్యకర్తల్లోని సత్తాని వెలికితీసేందుకు తాను ముందుంటానని రాహుల్ దిశానిర్దేశం చేశారు.

## న్యాయ సేవా సదన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




కర్నూల్ (శ్రీచక్ర) 08-03-2025 శనివారం కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కోర్ట్ ఆవరణలో గల న్యాయ సేవా సదన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యరంలో ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ధి గారు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గారు, శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి భూపాల్ రెడ్డి గారు, ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మి రాజ్యం గారు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జోష్ణ దేవి గారు, ఎక్సయిజ్ కోర్ట్ న్యాయమూర్తి సరోజనమ్మ గారు పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జడ్జి గారు మాట్టాడుతూ మహిళ దినోత్సవం విశిష్టత, మహిళల యొక్క ప్రాముఖ్యతను వివరించారు,అలాగే మహిళలు నేటి సమాజంలో జరుగుతున్న అరాచకాలు దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తే దేశం ఎంతగానో పురోగతి సాధిస్తుందని అన్నారు.

# సంపాదకీయం

## భారత్ ఆధీనంలోకి పీఓకే !

పాకిస్తాన్ ఇప్పుడో సమస్యల పుట్ట. ప్రజలకు మూడు పూటలా తిండి పెట్టే పరిస్థితి లేదు. కనీస అవసరాలు తీర్చే అవకాశాలు లేవు. ఇది సరిపోదన్నట్టుగా పాలు పోసి పెంచిన ఉగ్రవాదం ఆ దేశంపైనే తిరగబడుతున్న పరిస్థితి. అది కూడా సరిపోదన్నట్టుగా అణచివేస్తున్నారంటూ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు ప్రభుత్వంపై విరుచుకుపడున్నారు. మరే దేశానికైనా ఇన్ని సమస్యలుంటే పరిష్కారాల కోసం పాలకులు పని చేస్తారు. ఎలాగోలా ఆ కష్టాల నుంచి దేశాన్ని బటయపడేస్తారు. కానీ, పాకిస్తాన్ పాలకులకు మాత్రం దేశంలో ఎన్ని సమస్యలు ఉన్నా వాటన్నింటికీ ఒక్కటే సొల్యూషన్. అదే కశ్మీర్.! రాజకీయంగా పబ్బం గడుపుకోడానికి కశ్మీర్ అంశం వారికో అక్షయ పాత్రలా మారింది. ఇప్పుడు కూడా అదే చేసి ఇండియాతో చీవాట్లు తింది. మరో వైపు క్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌కు అప్పగిస్తే కశ్మీర్ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్. లండన్ పర్యటనలో ఖలిస్తాన్ వేర్పాటువాదులు ఆయన కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించడంపై విదేశాంగశాఖ మండిపడింది. తమ దేశంలో ఇలాంటి అరాచకాలు సహించేది లేదని ఖలిస్తాన్ వేర్పాటువాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించింది. లండన్ పర్యటనలో ఒకేసారి అటు ఖలిస్తాన్ వేర్పాటువాదులు , ఇటు కశ్మీర్ వేర్పాటువాదులకు ధీటైన సమాధానం ఇచ్చారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ . కశ్మీర్ సమస్యకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందని ప్రశ్నించిన పాక్ జర్నలిస్ట్‌కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి దొంగిలించిన కశ్మీర్ భూభాగాన్ని తిరిగి ఇచ్చినప్పుడే ఈ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు.ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్ముకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు జైశంకర్. అంతేకాకుండా అక్కడ అసెంబ్లీ ఎన్నికలను కూడా విజయవంతంగా ముగించినట్టు చెప్పారు. కశ్మీర్ ప్రజలకు ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయాన్ని అందించినట్టు ప్రకటించారు. జైశంకర్ పర్యటన సందర్భంగా లండన్‌లో ఖలిస్తాన్ వేర్పాటువాదులు మళ్లీ రెచ్చిపోయారు. జైశంకర్ కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించారు. జైశంకర్ కారు ముందు భారత త్రివర్ణ పతాకాన్ని అవమానించారు. ఈ ఘటనపై విదేశాంగశాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . భద్రతా లోపాలు బయటపడ్డాయిని , అరాచకశక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసంది.లండన్ లోని ఛాతమ్ హౌస్‌లో అధికారిక సమావేశాలు ముగించుకున్న జైశంకర్ బయటకు వచ్చారు. అదే సమయంలో ఖలిస్థానీ వాదులు అక్కడ ఆందోళన చేపట్టారు. ఖలిస్తాన్ జెండాలతో నిరసన తెలిపారు. ఓ దుండగుడు విదేశాంగ మంత్రి కారు వద్దకు దూసుకొచ్చాడు. అతడి చేతిలో భారత జాతీయ జెండా ఉండగా దాన్ని అవమానించేలా ప్రవర్తిస్తూ నినాదాలు చేశాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వెంటనే అతడిని పట్టుకున్నారు. ఖలిస్తాన్ అనుకూల వాదులను లండన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బ్రిటన్ విదేశాంగశాఖ కూడా ఈ వ్యవహారంపై స్పందించింది. శాంతియుత నిరసనలకు మాత్రమే తమ దేశం అనుమతిస్తుందని , హింసకు పాల్పడితే సహించేది లేదని ఖలిస్తాన్ వాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించిందిపాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో కీలక చర్చ జరుగుతోంది. అప్పుడే ఆ దేశ మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం సారాంశం మన కశ్మీర్‌లో ప్రజల హక్కుల కోసం పాక్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందని చెప్పడం. అంతేకాదు, కశ్మీర్‌లో ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకునేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనీ.. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని తీర్మానం చేశారు. ఆ తీర్మానా న్ని ఆ దేశ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది కూడా. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఆ తీర్మానాన్ని అక్కడి విపక్షాలు బాయ్‌కాట్ చేశాయి. ఇదే సమయంలో ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా పాకిస్తాన్ తీరుపై భారత ప్రతినిధి నిప్పులు చెరిగారు. గతేడాదే కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారనీ, కొత్తగా ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. కశ్మీర్‌పై పనికి మాలిన ఆరోపణలు మానేసి పాకిస్తాన్ తన అంతర్గత సమస్యలపై ఫోకస్ పెట్టాలని గడ్డి పెట్టారు.కశ్మీర్‌పై పాకిస్తాన్ తీర్మానం విషయానికి వస్తే.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనేది దాని అసలు పాయింట్. కాని, అందులో అసలు పాయింటే లేదు. ఒక్కసారి చరిత్రలోకి వెళితే ఆ క్లారిటీ పాకిస్తాన్‌కు వస్తుంది. కశ్మీర్ ఒకప్పుడు స్వతంత్ర సంస్థానం. 1947లో బ్రిటిష్ పాలన ముగిశాక సంస్థానాలపై సర్వాధికారాలు వాటి ప్రభువుల చేతికి వచ్చాయి. భారత్, పాకిస్తాన్ విభజన జరిగిన తర్వాత పూర్వపు సంస్థానాల్లో ఏది ఎటు చేరాలన్న ప్రశ్న వచ్చింది. తమ సంస్థానం భారత్, పాక్ రెండింట్లో ఏ దేశంలో కలిసేదీ నిర్ణయించే అధికారం ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్టు సంస్థానాధీశులకి ఇచ్చింది. ఆ ప్రకారం జమ్మూ కశ్మీర్ మహారాజు హరిసింగ్ నిర్ణయం చేసేలోపే పాకిస్తాన్ దుర్మార్గంగా దండెత్తించింది. జనావాసాలను కబళిస్తూ పాక్ సైన్యం శ్రీనగర్ దరిదాపులకు వచ్చేసింది. ఆ దశలో కశ్మీర్ మహారాజు హరిసింగ్ ఒక్కో ప్రాంతాన్నీ సాధించుకుంటూ ఆర్మీ ముందుకు కదిలింది.

# కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం

**స్వయం సహాయక సంఘాల మహిళలు కోటీశ్వరులు కావాలి**
**బాల్యవివాహాలను అరికట్టడంలో మహిళలు బాధ్యత తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**













కర్నూలు, మార్చి 08 (శ్రీచక్ర): కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం నగరం లోని ఎమ్ఆర్సీ కన్వెన్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా పండుగలా జరుపుకోవడం సాధించడమే మహిళలు సాధించిన గొప్ప గెలుపుగా అభివర్ణించారు..మహిళల పట్ల లింగ వివక్ష, ఓటు హక్కు, చదువుకునే అవకాశం లేని పరిస్థితులను అధిగమించి నేడు ఈ స్థానానికి ఎదగడం అంటే ఇదంతా మహిళలు ప్రపంచ వ్యాప్తంగాచేసినపోరాటమేనని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో, జిల్లాలో పొదుపు ఉద్యమం వల్ల మహిళల్లో చైతన్యం వెల్లివిరిసిందని కలెక్టర్ పేర్కొన్నారు..నేడు పొదుపు సంఘాల వద్ద ఉన్న డిపాజిట్ లు కలిపితే ఒక బ్యాంక్ సరిపోదని కలెక్టర్ ప్రశంసించారు. ప్రత్యేకంగా కర్నూలు జిల్లా లో పొదుపు ఉద్యమాన్ని చారిత్రక అంశంగా అభివర్ణిస్తూ, జిల్లాలో పొదుపు మహిళలు అద్భుత విజయాలు సాధించారని, వారు సాధించిన విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు..సమాజంలోనే కాదు కుటుంబంలో కూడా మహిళ పాత్ర చాలా విశిష్టమైనదని కలెక్టర్ తెలిపారు.. పిల్లల్ని పెంచడం, విద్యాబుద్ధులు నేర్పించడం, వారిని ప్రయోజకులుగా చేయడంలో తండ్రి బాధ్యతకంటేతల్లిబాధ్యత ఎక్కువని కలెక్టర్ ప్రశంసించారు.జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టే బాధ్యతలో మహిళలు తగిన సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటి వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయని కలెక్టర్ తెలుపుతూ, మీ గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే ఐసిడిఎస్ పిడి కి సమాచారం ఇచ్చే విధంగా బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ మహిళలకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ద్వారా మహిళలకు చేయూత అందించడం జరుగుతోందన్నారు..ఇందులో భాగంగా సెర్ప్ నుండి బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ. 100 కోట్లు, మెప్మా నుండి రూ.34 కోట్లు అందించడం జరుగుతోందని, నిన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఎమ్ఎస్ఎంఈ ప్రోగ్రాం కింద రూ. 55 కోట్ల రుణాలను అందించడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు గతంలో లక్షాధికారి కావాలన్న లక్ష్యంతో పని చేసే వారని, ఇప్పుడు ఆ లక్ష్యం కోటీశ్వరురాలుగా ఎదిగేలా ఉండాలన్నారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్పత్తులు అద్భుతంగా ఉన్నాయని, అయితే వీటికి తగిన మార్కెటింగ్ లేదన్నది తన అభిప్రాయం అన్నారు.. ఇందుకు సంబంధించి ప్లాట్ ఫాం ను వినియోగించుకుని స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ఫోటో లేదా వీడియో తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసినట్లయితే ఉత్పత్తుల ఆర్డర్లను ఎక్కువగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.. దీనికి సంబంధించి ఫ్లిప్కార్ట్ తో కూడా ప్రభుత్వం టై అప్ అవుతోందని, ఓ ఎన్ డి సిలో వెంటనే స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎన్రోల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు...తద్వారా భవిష్యత్తు లో ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.. ఈరోజు ఓ ఎన్ డి సి కింద దాదాపుగా 6000 మందిని ఎన్రోల్ చేయడం జరిగిందన్నారు.. ఎంఎస్ఎమ్ఈ ల కింద మహిళలకు ఈరోజు దాదాపు రూ. 13.27 కోట్ల రుణాలు, ర్యాపిడో ప్రోగ్రాం కింద ఎలెక్ట్రిక్ స్కూటీలను 25 మంది సభ్యులకు ఇవ్వడం జరిగిందన్నారు.. అదే విధంగా బీసీ కార్పొరేషన్ నుండి 50 మందికి ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తున్నామన్నారు... ఈ అవకాశాలను అన్నిటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు... కుట్టు శిక్షణ కార్యక్రమం పూర్తిచేసుకున్న వారికి కర్నూలు ఎంపీ గారు ఎంపీ ల్యాడ్ కింద 60 కుట్టు మెషీన్ లను అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వ సహాయంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యర్స్, ఆంధ్రప్రదేశ్ చాప్టర్ నుండి డివిజన్ కి 200 మంది చొప్పున 600 మందికి మిల్లెట్ బేకింగ్ మీద శిక్షణను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు.. మహిళలందరూ ఈ అవకాశాలను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుని ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని మహిళలు, అటు పుట్టినింటిలోనూ, ఇటు మెట్టినింటి లోనూ బరువు బాధ్యతలు మోస్తూ అమోఘమైన పాత్ర పోషిస్తారన్నారు. ప్రతి మగవాడి వెనుక ఒక మహిళ ఉంటుందనేది ఒక నగ్న సత్యం అన్నారు. ఇందుకు తానే ఒక సాక్ష్యం అని, తన భాగస్వామి సహకారంతోనే చిరుద్యోగి స్థాయి నుంచి ఎంపీ స్థాయికి చేరుకున్నానని ఎంపీ తెలిపారు.. జిల్లా లో పరిపాలనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డిఆర్ఓ, పోలీస్, తదితర డిపార్ట్మెంట్ లలో మహిళలు ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు.. రానున్న రోజుల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు వస్తే మహిళల పాత్ర చాలా అమోఘంగా ఉంటుందన్నారు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల పక్షపాతి అని, మహిళల కొరకు డ్వాక్రా సంఘాలను కూడా స్థాపించి, మహిళల్లో చైతన్యం తెచ్చారన్నారు.. పొదుపు చేసుకుంటూ వ్యాపారాలు చేస్తూ మహిళలు లక్షాధికారులయ్యారని, ఇప్పుడు కోటీశ్వరులు అవుతామనే లక్ష్యంతో వారు ఉన్నారని, ఇది ముఖ్యమంత్రి వల్లనే సాధ్యమయిందని ఎంపీ తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళల పట్ల చిత్తశుద్ధితో వుందన్నారు.. ఎన్నడూ లేని విధంగా, జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ క్రింద, బిసి వెల్ఫేర్ , ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖలద్వారా మహిళలకు రూ.150కోట్లతో చేయూత అందించడం జరుగుతోందన్నారు. మహిళలందరూ చైతన్యవంతులై, తమ పిల్లలను కూడా బాగా చదివించి కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కోరారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాల్లోనూ విజయం సాధిస్తున్నారని, కుటుంబ బాధ్యతల్లో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తారన్నారు.. పొదుపు మహిళలు రుణాలను పొంది ఆర్థికాభివృద్ధి సాధించారని, బ్యాంకులు కూడా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు ఇలాగే ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసి సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కోరారు..జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1917 లో రష్యన్ రెవల్యూషన్స్ సందర్భంగా మహిళా హక్కుల కోసం పోరాడుతున్న నేపథ్యంలో మార్చి 8 వ తారీకును గుర్తు చేసుకుంటూ 1922 లో మార్చి 08 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల హక్కులు, అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మహిళల కోసం దీపం 2 పథకంతో పాటు, వివిధ పథకాల ద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతోందని తెలిపారు.. వీటిని సద్వినియోగం చేసుకుని మహిళలు అభివృద్ధి చెందాలని జేసీ కోరారు. డిప్యూటీ మేయర్ రేణుకా శిద్దారెడ్డి మాట్లాడుతూ మగ పిల్లలకు చిన్నతనం నుండి బాలికల పట్ల నడుచుకునే విధానం పై అవగాహన కల్పించాలని సూచించారు.. మహిళలు చాలా సామర్థ్యం కలిగిన వారని, మహిళలు తమ వంతు పాత్ర పోషిస్తున్న క్రమంలో ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి తగిన ప్రోత్సాహం ఇస్తోందన్నారు. మహిళా ఇంటా,బయటా సమర్థవంతంగా తన పాత్ర పోషిస్తోందని, తన కుటుంబం ఫ్యాక్షన్ కు బలి అయినా కూడా తాను ధైర్యంగా ఉంటున్నానని, ఆడది అంటే అబల కాదని ఒక మహిళా శక్తి అని నిరూపించుకోవాలన్నారు. మహిళలు ముందుకు వచ్చి పిల్లలను చదివించుకోవాలని, పిల్లల చదువు కొరకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కలుగచేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజమ్మ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, డిఆర్వో సి.వెంకటనారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, మెప్మా పీడీ శివ నాగ లీల, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి అరుణ మహిళల గొప్పతనం గురించి కొనియాడారు..ఈ కార్యక్రమంలో కర్నూలు మునిసిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి జయమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులసీదేవి మైనార్టీ కార్పొరేషన్ అధికారి సబిహా పర్వానా, రెసిడెన్షియల్ పాఠశాలల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకట లక్ష్మి, తదితర జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అంతకు ముందు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్, ఎంపీ, జేసీ తదితరులు సందర్శించి, డ్వాక్రా సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు..

## రాష్ట్రంలో ఉన్న మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం,

**మహిళా పారిశ్రామికవేత్తలకు మరిన్ని ప్రోత్సహకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం,**
**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి వెల్లడి,**





ఎమ్మిగనూరు,మార్చి,8 (శ్రీ చక్ర):-జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మహిళలను అన్ని రంగాల్లో మహిళా సాధికారతను ప్రోత్సహిస్తు డ్వాక్రా స్వయం శక్తి మహిళా సంఘాల విజయాలతో ప్రపంచమే ఏపీ వైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేయూతనూ ఇస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సమానత్వం కోసం, సాధికారత కోసం, హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి కృషి చేస్తోంది తెలుగుదేశం పార్టీ నే అని తెలిపారు. చంద్రబాబు నిర్ణయం స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ లో సైతం మహిళా సాధికారత, క్షేమం, భద్రతకు ప్రాముఖ్యతనిస్తూ లక్ష్యాలను నిర్దేశించారన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం నాడు డ్వాక్రా గ్రూప్ సభ్యులుగా తీసుకొచ్చారని, డ్వాక్రా మహిళలు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఈ రోజు డ్వాక్రా మహిళలు అద్భుతాలు సృష్టిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు,అంగనవాడి మహిళలు, టిడిపి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో స్త్రీ- పురుషుల సమానత్వానికై పోరాడుదాం,

ఎమ్మిగనూరు,మార్చి, 8( శ్రీ చక్ర): దేశంలోని అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగాస్త్రీ-పురుషసమానత్వానికైపోరాడుదామనిప్రగతిశీలమహిళాసంఘం( పి.ఓ.డబ్ల్యు)డివిజన్ కన్వీనర్ లక్ష్మి, కో- కన్వీనర్ సోమేశ్వరి తెలిపారు.శనివారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం నందు అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఓ.డబ్ల్యు ఎమ్మిగనూరు డివిజన్ కన్వీనర్ లక్ష్మి,కో కన్వీనర్ సోమేశ్వరి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ - పురుష సమానత్వానికై పోరాడుదామని పిలుపునిచ్చారు. నేడు సమాజంలో మహిళలు ఎక్కువగా పురుషఆధిపత్య,పితృస్వామికభావజాలాన్ని ఎదురుకుంటున్నారని,వాటిని వ్యతిరేకించాలని అన్నారు.నేడు మన దేశంలోమహిళలపై ,చిన్నారులపైఅత్యాచారాలు,ప్రేమోన్మాదదాడులు ,హత్యలుపెరిగిపోతున్నాయని,వాటిని అరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు మహిళలకు ప్రత్యేక చట్టలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు,నెలకు 1500 రూపాయలు ,మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతో స్వయంపోషక నిధులు కేటాయిస్తామని డబ్బా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ఆ హామీలను విస్మరించాయని తెలిపారు.తక్షణమే కూటమి ప్రభుత్వం మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు పార్వతి,అల్లమ్మ, అంజినమ్మ,ఉష,వైష్ణవి,విజయకుమారి,శంకరమ్మ, షాహీదా,నురా బీన్,రుక్మిణి పాల్గొన్నారు.



## హిందుత్వమంటే ఆత్మస్వరూప జ్ఞానమే

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**

**అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**





పగిడ్యాల, మార్చి 8 (శ్రీచక్ర): హిందుత్వమంటే నిత్యము, శాశ్వతము అయిన ఆత్మస్వరూపాన్ని తెలుసుకోవడమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఎస్.భానోజీరావు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాత, ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత జిల్లా వైద్య అధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు, మండల ఆరోగ్య పర్యవేక్షకులు అశ్వాటి రాముడు, జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, గ్రామ సత్సంగ సభ్యులు కొమారి ఆంజనేయులు, ఎల్. మద్దిలేటి గౌడ్, కె.వెంకటేశ్వర్లు, శరబన్న, తూర్పాటి సామన్న, నరేంద్ర గౌడ్, కాశయ్యాచారి, యం.స్వామన్న, తిరుపతయ్య,రాముడుగౌడ్,ఆదినారాయణ,లక్ష్మాగౌడ్, నారాయణగౌడ్,గోవిందు,లక్ష్మరాముడుతోపాటుపెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## న్యాయ సేవా సదన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





కర్నూలు లీగల్, మార్చి 8, (శ్రీచక్ర ): నగరంలోని జిల్లా కోర్ట్ ఆవరణలోని న్యాయ సేవా సదన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకట హరినాథ్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి భూపాల్ రెడ్డి, 7వ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మి రాజ్యం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జోష్ణ దేవి, ఎక్సయిజ్ కోర్ట్ న్యాయమూర్తి సరోజనమ్మ పాల్గొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి మాట్టాడుతూ మహిళ దినోత్సవం విశిష్టత, మహిళల యొక్క ప్రాముఖ్యతను వివరించారు, అలాగే మహిళలు నేటి సమాజంలో జరుగుతున్న అరాచకాలు దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తే దేశం ఎంతగానో పురోగతి సాధిస్తుందని అన్నారు. అనంతరం జిల్లా జడ్జి గారు మహిళా న్యాయ మూర్తు లైన లక్ష్మి రాజ్యం, జోష్ణ దేవి, సరోజనమ్మ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని కోర్టు ల మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలందరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి: డా. శాంతికళ

- కిమ్స్ హాస్పిటల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు
- సాధారణ ప్రసవాలపై కిమ్స్ వైద్యుల నిరంతర కృషి



కర్నూలు, మార్చి 8 (శ్రీచక్ర): ప్రతి మహిళా తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ డా. శాంతికళ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరూ ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. మగవారితో సరిసమానంగా సమాజంలో గౌరవం పొందుతున్నారు. అయితే వారిలో వచ్చే సమస్యలపై ఇంకా పూర్తి అవగాహన పొందలేకపోతున్నారు. కాబట్టి 35 ఏళ్లు దాటిన ప్రతి మహిళ తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కొన్ని వ్యాధులను మనం ముందే పసిగట్టడం వల్ల చికిత్సల చేసి నయం చేసే అవకాశం ఉందన్నారు. అంతేకానీ ఏదైన ఆరోగ్య సమస్య వస్తే తప్పకుండా వైద్యుల వద్దకు వెళ్లాలని అన్నారు. కిమ్స్ హాస్పిటల్ సాధారణ ప్రసవాల కోసం వైద్యులు చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్ సిఓఓ డా. సునీల్ సేపూరి మాట్లాడుతూ× అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజీతో పాటు, గుండె సంబంధిత పరీక్షల కోసం ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకవచ్చాం. ఈ అవకాశాన్ని కర్నూలులోని ప్రతి మహిళాకు ఉపయోగపడుతుందన్నారు. మహిళా ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు బాగుటుందన్నారు. కాబట్టి ఆరోగ్య సమస్యలపై అవగాహన ఉండాలన్నారు. అలాగే కిమ్స్ కడల్స్ లో సాధారణ ప్రసవాల కోసం వైద్యులు నిరంతరం కృషి చేస్తున్నారని.. కిమ్స్ కడల్స్ హాస్పిటల్ నందు సుఖ ప్రసవాలు గురించి గర్భిణీలకు లమాజ్, యోగ, ఫిజియోథెరఫీ, మొదలగు కార్యక్రమాలను చేస్తున్నారని తెలిపారు. గతంతో పోలిస్తే ఇప్పుడు సాధారణ ప్రసవాల సంఖ్య పెరగిందన్నారు. గైనకాలజీ విభాగాధితి డా. లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ× పురుషులతో పోలిస్తే... మహిళల్లో ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. ప్రత్యేకంగా మహిళల కోసం కొన్ని రకాల పరీక్షలు ఉంటాయి. క్రమం తప్పకుండా ఆయా పరీక్షలు చేయించుకోవడం వలన భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలను అరికట్టవచ్చన్నారు. ప్రధానంగా హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వలన సర్వెకల్ క్యాన్సర్ ని అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్యులు డా. అరుణ, డా. శిల్ప, డా. కుసుమ, డా. సుష్మ, డా. శృతి, డా. సాహితి, డా. శ్వేత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాల మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**ఎపిఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్**

**పోలీసు కుటంబాలకు మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు**





కర్నూలు, మార్చి 8 (శ్రీచక్ర) :మహిళలు, బాలికల భద్రతే ద్యేయమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , ఎపిఎస్పీ కమాండెంట్ 2 వ బెటాలియన్ దీపికా పాటిల్ లు శనివారం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమిలియో హాస్పిటల్, కర్నూలు ఒమేగా హాస్పిటల్స్ డాక్టర్ల ఆధ్వర్యంలో పోలీసు కుటుంబాల మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ను జిల్లా ఎస్పీ గారు , ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఉచిత మెగా వైద్య శిబిరం ను ప్రారంభించారు. మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పెషలిస్టు డాక్టర్ల చే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రంగాల్లో మహిళా సాధికారతను పెంపొందించాలన్నారు. వారి కృషిని అభినందించాలన్నారు. లింగ సమానత్వం పై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్యేశమన్నారు. ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ మాట్లాడుతూ మహిళలు భర్త, పిల్లల గురించే ఎప్పుడూ ఆలోచిస్తారే కానీ మహిళలు ఎప్పుడూ తమ ఆరోగ్యం గురించి ఆలోచించరన్నారు. ఎదైనా అత్యవసరమైతే తప్ప హాస్పిటల్ కు వెళ్ళరన్నారు.మహిళలు సరైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మన కోసం, మన ఆరోగ్యం కొరకు రోజూ కొద్ది సేపు సమయం కేటాయించి నడక, యోగా వంటివి చేయాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ గారు, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ కలిసి కర్నూలు అమిలియో, కర్నూలు నందికొట్కూరు రోడ్డులో ఉన్న ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లను శాలువతో సన్మానించి , మెమెంటోలు అందజేశారు. 2 డిఈకో, ఈసిజి, బిపి, షుగర్, హెచ్ బి, కంటీ పరీక్షలను అమిలీయో హాస్పిటల్ డాక్టర్లు నిర్వహించారు. పాప్ స్మియర్, మమోగ్రఫీ, బి.పి. షుగర్ పరీక్షలను ఒమెగా హాస్పిటల్ డాక్టర్లు నిర్వహించారు. మొత్తం 324 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి , ఉచితంగా మెడిసిన్ ను పంపిణీ అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు అమిలియో హాస్పిటల్ డాక్టర్లు లక్ష్మి ప్రసాద్, శృతి, రేవతి, విజయలక్ష్మి, విష్ణుచంద్రిక, మునీరా బేగం, పవన్ తేజ ఒమెగా హాస్పిటల్ డాక్టర్లు ఆదిత్య , శిల్ప, మార్కెటింగ్ టీం షేక్షావలి, రంజిత్ కుమార్, పోలీసు వేల్ఫేర్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ శ్రీమతి ఆర్. స్రవంతి , డిఎస్పీలు శ్రీనివాసాచారి, బాబు ప్రసాద్ , ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ, భాషా, భాస్కర్ రావు , ప్రసాద్, సిఐలు, ఆర్ ఐలు , ఆర్ ఎస్సైలు , మహిళా పోలీసులు , మహిళా హోంగార్డులు మరియు పోలీసు కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల నిర్వహణ ‘అద్భుతం

**93.18% శాతం లబ్దిదారులు సంతృప్తి**

**7.20 లక్షల మంది ఆకలి తీర్చిన 5 అన్న క్యాంటీన్లు**

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు వెల్లడి**





కర్నూలు, మార్చి 8 (శ్రీచక్ర): నగరంలో అన్న క్యాంటీన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని, దానికి ప్రజల ఫీడ్‌బ్యాక్‌కే నిదర్శనమని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం ఆయన పాత బస్టాండ్, కలెక్టరేట్, ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్న క్యాంటీన్లను ఆకస్మిక తనిఖీలు చేశారు. టిఫిన్ చేస్తున్న లబ్దిదారులను ఆత్మీయంగా పలకరించి, ఆహర రుచి, శుభ్రత, నిర్వహణలపై ఆరా తీశారు. అక్కడే ఉన్న మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్న క్యాంటీన్ల నిర్వాహకులకు కమిషనర్ పలు సూచనలు చేశారు. మెనూలో ఉన్న ఆహార పదార్థాలను, స్వచ్ఛమైన తాగునీరును ప్రజలకు తప్పనిసరిగా అందించాలని, ఆవరణలో శుభ్రత, డస్ట్‌బిన్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే నగరపాలక అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అనంతరం మెనూ, భోజనం వడ్డింపు, టోకెన్ల జారీ విధానాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు బయటకు వచ్చినప్పుడు భోజనం కోసం వందల రూపాయలు ఖర్చు చేయలేక పస్తులు ఉంటారని, వారిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కే భోజనం అందించే అన్న క్యాంటీన్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అర్హతలేమి లేకుండా కేవలం రూ.5 లు ఉంటే చాలు, పెద్ద హోటల్లో అందించేంత మెనూతో, అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో మూడు పూటలా ప్రజలు భోజనం చేయవచ్చన్నారు. నగరంలో అన్న క్యాంటీన్లు అద్భుతంగా, సంతృప్తికరంగా ఉన్నాయంటూ, భోజనం చేసిన లబ్దిదారుల్లో 93.18 శాతం తమ ఫీడ్‌బ్యాక్‌లో తెలిపారని వెల్లడించారు. నగరంలో ఐదు మాసాల క్రితం 5 అన్న క్యాంటీన్లను ప్రారంభించగా, ఇప్పటికీ 7,20,652 మంది భోజనం చేశారని కమిషనర్ పేర్కొన్నారు.

# పేదలకు అండగా బీజేపీ ప్రభుత్వం

- మహిళలను గౌరవించటం మన సాంప్రదాయం
- బీజేపీ డివిజన్ ఇన్ చార్జ్ పురుషోత్తం రెడ్డి
- బీజేపీ జిల్లా అధ్యక్షులుగా రామకృష్ణ ఎన్నిక





మంత్రాలయం, మార్చి 8(శ్రీచక్ర) : అట్టడగు పేద ప్రజలకు బీజేపీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదోని డివిజన్ బీజేపీ ఇన్ చార్జ్, హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం మంత్రాలయంలోని ప్రైవేటు లాడ్జిల్లో ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి సమావేశం లో ఆయన మఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా నూతనంగా బీజేపీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయిన రామకృష్ణ ను శ్యాలువ, గజ మాలతో సన్మానించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మన దేశ సాంప్రదాయ పద్ధతి ప్రకారం గౌరవంగా తోటి మహిళలచే సన్మానించారు. ఈ ఆయన మాట్లాడుతూ, మన దేశంలో పేద ప్రజల పేదరికం నిర్మూలనకు బీజేపీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినా కొందరు కూటమి నాయక పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇలాగే కొనసాగితే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దృష్టికి అలాగే అధిష్టానం దృష్టికి తీసుకు వెళతామని మండిపడ్డారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బీజేపీ జిల్లా అధ్యక్షు ామకృష్ణ మాట్లాడుతూ, బీజేపీ నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అన్ని విధ అండగా ఉంటామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు అందరూ కల కట్టుగా పని చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పీ డివిజన్ ఇన్ చార్జ్ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు మండలాల బీజేపీ నాయకులు రామకృష్ణన నంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లార్తి,కౌతాళం ఉరుకుంద పుణ్యక్షేత్రాలకు ఎమ్మిగనూరు డిపో నుండి ఆర్టీసీ బస్సులను నడపండి

,ఎమ్మిగనూరు,మార్చి,8 (శ్రీ చక్ర):– ఎమ్మిగనూరు పట్టణంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డా.బివి.జయనాగేశ్వర్ రెడ్డికి ఎల్లార్తి,కౌతాళం,ఉరుకుంద పుణ్యక్షేత్రాలకు బస్సు సర్వీసులను నడపాలని మైనార్టీ నాయకులు వినితే పత్రం అందజేశారు.పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కొరకై నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నుండి ఎల్లార్తి,కౌతాళం వయా ఊరుకుంద గ్రామాలైన పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సులు పున ప్రారంభించాలని ముస్లిం మైనారిటీ నాయకులు కె యం డి ఫరూక్ .షాభిర్ .ముల్లా ,కలిముల్లా,నజీర్,నవాజ్. అమానుల్లా .ఇ షాక్. బడేసాబ్,అబ్దుల్లా .ఫరీద్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి ఆర్టీసీ బస్సులు కౌతాళం,ఉరుకుందు ఎల్లర్తి, గ్రామాలకు ఆర్టీసీ బస్సులు గతంలో నడిచేవని ప్రస్తుతం వాటిని నిలిపివేయడంతో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ముస్లింల పవిత్ర పుణ్యక్షేత్రం ఎల్లార్తి, కౌతాళం గ్రామాలకు మళ్లీ బస్సులను పున:ప్రారంభించాలని కోరారు.

# మహిళల ఆర్థిక పరిపుష్టే ప్రభుత్వ లక్ష్యం

## విజయాలును పొందిన మహిళలును రోల్ మోడల్ గా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలి మహిళా దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మేనేజర్ రామకృష్ణా రెడ్డి




కోట మార్చి 8 (శ్రీచక్ర) : భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలను సాధించిన మహిళలును రోల్ మోడల్ గా తీసుకుని ఉన్నతస్థాయి కి చేరుకోవాలని ఎన్ బి కే ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల మేనేజర్ రామకృష్ణా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని విద్యానగర్ లోని స్థానిక ఎన్ బి కే ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఉమెన్ ఏంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ టి. వళ్ళీదేవి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల మేనేజర్ రామకృష్ణా రెడ్డి పాల్గొని ఉన్నతస్థాయిలో ఉన్న పలువురు మహిళలను ఆదర్శవంతంగా తీసుకుని సంఘంలో ఉత్తమమైన విజయాలను పొందాలని పలు సూచనలు, సలహాలును తెలియజేశారు .అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఓ.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజానికి విద్యార్థినుల ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కో ఆర్డినేటర్ రాజేష్,డాక్టర్ గాది.శ్రీనివాసులు,డాక్టర్ టి. వళ్ళీదేవి,సుజాత, రోహిణి,లక్ష్మి దివ్య, లత,లాలస తో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమానత్వం : అబ్దుల్ అజీజ్



శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు మార్చ్ 8 రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సృష్టికి మూలస్తంభాలు మహిళలని, ఆ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. తల్లి పాదాల చెంత మోక్షం లభిస్తుందని ఇస్లాం బోధిస్తున్నట్లు మహిళల ఔన్నత్యాన్ని వివరించారు. ఎన్‌టిఆర్ ఒక తండ్రిలా ఆలోచించి ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, రాజకీయంగా మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించి జిల్లా పరిషత్, పంచాయతీ, మున్సిపల్ పాలకవర్గాల్లో మహిళలకు పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. నేడు దేశవ్యాప్తంగా బేటీ పడావో...బేటీ బచావో కార్యక్రమం జరుగుతుందని, ఆడబిడ్డలందరూ బాగా చదువుకోవాలని, విద్యతోనే మహిళల అభ్యున్నతి, సమానత్వం సాధ్యమని అజీజ్ అన్నారు. ఆడపిల్లలను చదివించే బాధ్యతను తల్లులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమల జిఎం మారుతీప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, హ్యాండ్లూమ్స్ ఎడి వరప్రసాద్, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ, పలువురు జిల్లా అధికారు, మెప్మా, డిఆర్‌డిఎ పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీ కాజులూరు మండల అధ్యక్షులుగా కృష్ణమూర్తి

కాజులూరు, మార్చి 8( శ్రీచక్ర):కాజులూరు మండల వైఎస్ఆర్సీపి అధ్యక్షులుగా కుయ్యేరు గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నేత ,ఆ గ్రామ సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి నియమితులయ్యారు. ఈమేరకు శనివారం ఆయన స్థానిక విలేకరులకు విషయాన్ని తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి, ఆపార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలువురుకి పట్టణ ,మండలాలకు చెందిన ఈ నియామకాలు జరిగాయి . ఇందులో భాగంగా రామచంద్రపురం పట్టణ పార్టీ అధ్యక్షుడిగా గాదంశెట్టి శ్రీధర్ నియమితులయ్యారు. అలాగే కాజులూరు మండల పార్టీ అధ్యక్షుడిగా పిల్లి కృష్ణమూర్తి, కె.గంగవరం మండల పార్టీ అధ్యక్షుడిగా పెట్టా శ్రీనివాసరావులు , రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గానికు చెందిన వీరిని నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీచేశారు. కాగా కృష్ణ మూర్తి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం నుండి ఆయన అభిమానిగా పనిచేస్తూ ఆయన మరణానంతరం ఆయన కుమారుడు మాజీముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రారంభం నుంచి పార్టీలో పనిచేస్తూ వచ్చారు. ఈయన గత 2014 లో కుయ్యేరు ఎంపిటిసి గాను ప్రస్తుతం కుయ్యేరు గ్రామ సర్పంచ్ గా కొనసాగుతున్న కృష్ణమూర్తి ని కాజులూరు మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు గా నియమితులయ్యారు. దీంతో ఆయన నియామకం పట్ల మండలంలో పలువురు వైసీపీ శ్రేణులు అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు



### రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్‌కస్తూర్బ కళాక్షేత్రంగా ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, మార్చి 8 మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించి అన్ని రంగాల్లో ముందంజ వేయాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం ఉదయం నగరంలోని కస్తూర్బ కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ హాజరయ్యారు. తొలుత మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సెల్ఫీబూత్‌ను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్, డిఆర్‌డిఎ, మెప్మా, పోలీసు, రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను అతిథులు సందర్శించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయంగా ఎదిగేందుకు సంక్షేమ పథకాలతో పాటు సబ్సిడీపై రుణాలు, స్వయం ఉపాధి పథకాలు అందించనున్నట్లు చెప్పారు. మహిళల రాజకీయ ప్రవేశానికి శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకే దక్కిందన్నారు. 1986-87లో మహిళలందరూ రాజకీయాల్లో రావాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ బీసీలకు 20శాతం, మహిళలకు 9శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలను ప్రోత్సహించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్లమెంటులో ఆర్టికల్ 73, 74 ప్రకారం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, జడ్పీ చైర్మన్ ఐదెంచెల వ్యవస్థకు నాంది పలికి మహిళలకు పెద్దఎత్తున అవకాశాల కల్పించేందుకు ఎన్టీఆర్ కృషిచేశారన్నారు. మైనార్టీ ఆడబిడ్డల కోసం షాదీముబారక్‌ను తాను మంత్రిగా వున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రారంభించినట్లు గుర్తుచేశారు. నేడు ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ఈ కార్యక్రమం జరగలేదని, మైనార్టీలు, బీసీలు, ఎస్టీ, ఎస్సీల కోసం మళ్లీ ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులందరూ బడికి రావాలనే ఉద్దేశ్యంతో 2001లో మధ్యాహ్న భోజనాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని, ఇప్పుడు ఇంటర్ విద్యార్థులకు కూడా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దీనిద్వారా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వారి ఆర్థిక పరిపుష్టే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకుసాగుతుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమల జిఎం మారుతీప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, హ్యాండ్లూమ్స్ ఎడి వరప్రసాద్, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ, పలువురు జిల్లా అధికారు, మెప్మా, డిఆర్‌డిఎ పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## ఓర్పు నేర్పు, సహనం మహిళల సొత్తు : ప్రశాంతిరెడ్డి







శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు మార్చ్ 8 కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఓర్పు, నేర్పు, సహనం మహిళల సొత్తు అని, జీవితంలో ఎన్ని ఒడిదుడులు ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి ఒక్క మహిళ ఉంటుందని ఆమె అన్నారు. సృష్టికి మూలం మహిళే అని అన్నారు. తల్లిగా, భార్య, అక్కగా, చెల్లిగా అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు, మనోధైర్యం, ఆత్మ గౌరవంతో ఏదైనా ఒక లక్ష్యాన్ని సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజేతలుగా నిలుస్తామని చెప్పారు. ఒకసారి ప్రయత్నించి నిరాశ చెందకుండా, మళ్లీ మళ్లీ సంకల్పబలంతో ప్రయత్నిస్తే తప్పకుండా గెలిచి తీరుతామని ఆమె మహిళలను చైతన్యపరిచేలా స్ఫూర్తివంతమైన సందేశాన్నిచ్చారు. కుటుంబ వ్యవస్థను సమపాళ్లలో ముందుకు నడిపిస్తూ, ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తున్న మహిళలు అదే ఓర్పుతో అనుకున్న లక్ష్యాల వైపు పయనించాలని పిలుపునిచ్చారు. మహిళలందరూ కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చిన అనంతరమే సమాజంలో మన హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషిచేశారని, ఆస్తిలో హక్కు కల్పిస్తే, సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళల ఆర్థికపరిపుష్టికి కృషిచేశారన్నారు. ప్రభుత్వాలన్నీ కూడా మహిళలకు అండగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, ప్రతిఒక్కరూ వీటిని అందిపుచ్చుకుని ఉన్నతంగా జీవించాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, మెప్మా, ఐసిడిఎస్ పిడిలు నాగరాజకుమారి, రాధమ్మ, సుశీల, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, పరిశ్రమల జిఎం మారుతీప్రసాద్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్‌కుమార్, హ్యాండ్లూమ్స్ ఎడి వరప్రసాద్, ట్రైకార్ డైరెక్టర్ టి అనూరాధ, పలువురు జిల్లా అధికారు, మెప్మా, డిఆర్‌డిఎ పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యకే ప్రాధాన్యత

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి సత్యం





రామచంద్రపురం, మార్చి 8(శ్రీచక్ర)నేటి యువతకు విలువలతో కూడిన విద్య ఎంతైనా అవసరమని అలాంటి విద్యను అందించే కళాశాలకు గుర్తింపు తోపాటు ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి సత్యం పేర్కొన్నారు. ఈమేరకు శనివారం రామచంద్రపురంలో రాజగోపాల్ సెంటర్లో నూతనంగా తలపెట్టిన శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురంలో నూతనంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేసిన కళాశాల కరెస్పాండంట్ లు శ్రీకాంత్, చంద్రకాంత్ లను అభినందించారు. నాణ్యమైన విద్య అందించడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చుని అన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఫీజుల్లో రాయితీలు అందించాలని కోరారు. విద్యకు సంబంధించి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవా కోణంలో చూడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధన ఉండాలన్నారు. జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య కోసం ఇటీవల సుదీర్ఘ ప్రాంతాలకు తరలి వెళ్తున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ఉత్తమ విద్యే లక్ష్యంగా ఇక్కడ కళాశాల ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులకు దగ్గరగా ఉంటూ నాణ్యమైన విద్యను అభ్యసించగలరని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని నియమించి అత్యుత్తమ బోధన అందిస్తామన్నారు. ప్రస్తుతం బైపీసీ,ఎంపీసీ గ్రూపులతో ప్రారంభించామని, త్వరలోనే మరిన్ని గ్రూపులను చేరుస్తామన్నారు. విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని అతి తక్కువ ఫీజులతో కోర్సులు అందిస్తున్నామన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు యువజన నాయకులు అక్కల రిస్వాంత్,కంచుమూర్తి బాబూరావు, సెయింట్ న్ గ్లోరియా స్కూల్ ఇన్చార్జీలు ఇందిరా సత్యవతి, ప్రేమ సుజి, కళాశాల సిబ్బంది గోవింద్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీ-పురుష సమానత్వంకై పోరాడాలి

### ఎన్నికలలో మహిళలకు యిచ్చిన హామీలు అమలు చేయాలి
### సమానపనికి-సమాన వేతనంకై ఉద్యమించాలి
### పి ఓ డబల్యూ జిల్లా నాయకురాలు బి మమత






శ్రీచక్ర ప్రతినిధి సైదాపురం,మార్చి 08 పిఓడబ్ల్యూ జిల్లా కమిటీ అద్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా కార్యాలయం నుండి మహిళలు పెద్ద ఎత్తునప్రదర్శన గా బయలుదేరి సైదాపురం పుర వీధుల్లో ర్యాలీ గా బయలుదేరి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో యిచ్చిన హామీలు అమలు చేయాలని,శ్రీ పురుష సమానత్వం కు పోరాడాలని,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని మహిళ లపై జరుగుతున్న లైంగిక దాడులను అపాలనీ నినాదాలు చేస్తూ ప్రదర్శనగా బయలు దేరి పి ఓ డబ్ల్యు జిల్లా కార్యాలయం లోమార్చి 8 శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా పీవోడబ్ల్యూ పిలుపు లో బాగంగా సభ జరిగింది. సభకు అధ్యక్షత పి.ఇందిరమ్మ వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు బి మమత మాట్లాడుతూమార్చి 8 శ్రామిక మహిళల పోరాటదినంస ందర్భంగా స్త్రీ-పురుష సమానత్వంకై పోరాడాలని, ఆధిపత్య పితృస్వామ్య భావజాలాన్ని వ్యతిరేకించాలని, సమాన పనికి - సమాన వేతనంకై ఉద్యమించాలని, కగార్ పేరుతో ఆదివాసీ మహిళలపై జరుగుతున్న మారణకాండను తక్షణమే ఆపాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలుకై ఉద్యమించాలని పీవోడబ్ల్యూ పిలుపునిస్తోందన్నారు. స్త్రీ,ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా సాంస్కృతికంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని అప్పుడే,స్త్రీ జాతి అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని అన్నారు. కానీ పాలక ప్రభుత్వాలు మహిళలను ఆట బొమ్మల చూస్తున్నారే,తప్ప వారి హక్కులను పూర్తిగా హరిస్తూ పురుష ఆధిపత్య భావజాలంతో స్త్రీ ని వంటింటి కుందేలుగా బంధిస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను, నర్సుల సమస్యలను, మున్సిపల్ వర్కర్ల సమస్యలను, పాకి పనిచేసే మహిళల సమస్యలను, భవన నిర్మాణ రంగంలోని మహిళల సమస్యలను, ఇతర అన్ని రంగాలలో పనిచేస్తున్న మహిళల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని, అందుకోసం ప్రతి ఒక్క మహిళ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా, గృహ హింసలకు వ్యతిరేకంగా, వరకట్నపు వేధింపులకు వ్యతిరేకంగా, ఇతర అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా, ఇతర కుల, వర్గ, జెండర్ కు వ్యతిరేకంగా నిత్యం పోరాడాలన్నారు. దశాబ్దాలుగా శ్రామిక మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మార్చి '8'ని పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య, ఐ ఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు కె రమేష్,అడసన పల్లి నాగమణి,పి ఓ డ బ్ల్యూ నాయకురాలు అడసన పల్లినాగమణి,వనపలఅ నుష,లక్ష్మితులనమ్మ ,శ్రావణి,పెంచలమ్మ లు తదితరులు పాల్గొన్నారు.


## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

### హసన్ బాదలో పలువురు మహిళామూర్తులకు ఘన సత్కారం



రామచంద్రపురం, మార్చి 8(శ్రీచక్ర) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.హసన్ బాద గ్రామసచివాలయం,అంగన్వాడీ, ఆరోగ్య, డ్వాక్రా సిబ్బంది, మహిళా పోలీస్ లను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,ఉప సర్పంచ్ నీలం భవాని,వార్డ్ సభ్యులు గొల్ల పళ్ళ పద్మరాజు, కొండాయ పాలెపు వీరబాబు తదితరులు వారిని ఘనంగా సత్కరించారు.గత ఐదు సంవత్సరములుగా హసన్ బాద గ్రామానికి విశేష సేవలందిస్తూ ఈ సత్కారాన్ని స్వీకరించిన సోషల్ వెల్ఫేర్ అసిస్టంట్ వెంకట లక్ష్మి,ఏఎన్ఎం వెంకట రమణ,వ్యవసాయ సహకారిని ధరణి,మహిళా పోలీస్ లలిత,అంగన్వాడీ టీచర్స్ పద్మ,లక్ష్మి లను, డ్వాక్రా యానిమేటర్ మణి తదితరులను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అభినందించారు.ఈ సంధర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ 1908 న్యూయార్క్ లో 15000 మంది మహిళలు వారి హక్కుల కోసం కార్మిక ఉద్యమ ర్యాలీ నిర్వహించగా అప్పటి అమెరికన్ సోషలిస్టు పార్టీ వారికి పురుషులతో సమాన వేతనం,ఓటు హక్కును కల్పించి జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది.అమెరికా కోపెన్ హర్గ నగరంలో"ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్" సదస్సులో క్లారా కాటకిన్ అనే మహిళ పరిపాదనతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని,దీన్ని ఐక్యరాజ్యసమితి 1975 నుండి 40 సంవత్సరములుగా అధికారికంగా ఈ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తుందని సర్పంచ్ తెలియజేసారు.సృష్టికి మూలమైన స్త్రీ పూజ్యనీయురాలని,ఎక్కడ స్త్రీ గౌరవించపడుతుందో అక్కడ దేవతలు ఉంటారని, స్త్రీ కన్నీటికి ఏ మగాడు కారకుడు కాకూడదని,స్త్రీ ఆడదిగా పిలవబడుతూ పుట్టినిల్లు,మెట్టినిళ్ళు రెండు వంశాలను తరింప జేస్తుందని కావున ప్రతీ ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు స్త్రీల గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరికీ సౌభాగ్య వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్వో సత్తిబాబు,సచివాలయం, రెవిన్యూ సిబ్బంది,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో పెట్రోల్ మోసం



అనంతపురం మార్చి 8(శ్రీచక్ర) , మనం పెట్రోల్ బంకులోకి వెళ్లి ట్యాంకులో పెట్రోల్ కొట్టించుకుంటాం. ఇప్పుడు ఎవరూ లీటర్లలో కొట్టించుకోవడం లేదు. వంద .. రెండు వందలు అని లెక్కవేసి కొట్టించుకుంటున్నారు. ఇక్కడే అతి పెద్ద స్కాంకు పెట్రోల్ బంకుల యజామాన్యాలు తెరలేపాయి. లీటర్‌కు 60 నుంచి 100 ఎంఎల్ వరకూ ఎక్కువ రీడింగ్ వచ్చేలా డిస్పెన్సర్ చిప్‌లను రీ ప్రోగ్రామించి చేసి కోట్లు కొట్టేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఈ మోసం వెలుగు చూసింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ , లీగల్ మెట్రాలజీ అధికారులు సంయుక్తంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెట్రోల్ బంకుల పైన దాడులు చేశారు. ఈ సందర్భంగా తనిఖీలు చేయడంతో నయా మోసం బట్టబయలైంది. అనంతపురం నగరంలోని జయలక్ష్మి ఆటో కేర్, ఎస్ పి అండ్ సన్స్, విజయ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ పంపులు డిస్పెన్సింగ్ యూనిట్ (డియూ)కి చిప్ నీ అమర్చి వినియోగదారులకు తక్కువ పెట్రోల్ అంటగట్టి ఏడాదిలో కోట్లకు కోట్లు కొల్లగొడుతున్నట్లుగా గుర్తించారు. 2023 సంవత్సరం కంటే ముందు తయారి అయినడియూ యూనిట్ ను ఓపెన్ చేయాలంటే ఓటీపీ అవసరం లేదు. 2023 సంవత్సరం తర్వాత తయారి అయిన డియూ యూనిట్ ఓపెన్ చేయాలంటే 22 అంకెలు గల ఓటీపీ వస్తుంది. అందులో 11 అంకెలు డీలర్ కు, 11 అంకెలు కంపెనీ టెక్నీషియన్ కు వస్తుంది. మొత్తం 22 అంకెలు ఎంటర్ చేస్తేనే మెషిన్ ఓపెన్ అవుతుంది. ప్రతి కంపెనీకీ జిల్లాకు ఒకరు లేదా ఇద్దరు టెక్నీషియన్లు ఉంటారు. వినియోగదారులు బాటిల్స్ లో కాని క్యాన్ లలో గాని పెట్రోల్ నింపమని అడిగినపుడు డిస్పెన్సరింగ్ యూనిట్ 2 ఆన్, ఆఫ్ రిమోట్ ద్వారా పనిచేసే మెకానిజం ద్వారా మెషిన్ ను కంట్రోల్ చేసి, సరైన కొలతలతో నింపుతారు. మిగతా వాహనాలు వచ్చినప్పుడు మాత్రం.. తక్కువ మొత్తంలో పెట్రోల్ పోస్తున్నారు. సాధారణంగా లీగల్ మెట్రాలాజి అధికారులు ప్రతి సంవత్సరం పెట్రోల్ పంపులను తనిఖీ చేసి సీలు వేయడం జరుగుతుంది. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు లీగల్ మెట్రాలాజి అధికారులు తనిఖీ నిమిత్తం వెళ్ళినప్పుడు లీగల్ మెట్రాలాజి వారు వేసిన సీళ్లు వేసినట్లుగానే వున్నాయి, కాని లోపల టాంపరింగ్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. పెట్రోల్ డీజిల్ పంపులకు లోపల డీయూ ప్లైజర్ బోర్డులను ట్యాంపరింగ్ చేసి కొత్తగా ప్రోగ్రామింగ్ చేసిన చిప్ ను అమచినారు. ఇందులో టుఖేయిం కంపెనికి చెందిన డిస్పెన్సివ్ యూనిట్ ను వాడుతున్నారు. మిషిన్ లో ఏర్పాటు చేసిన బోర్డులను ట్యాంపరింగ్ చేయడం వలన ఒక లీటర్ పెట్రోల్ డీజిల్ కు సుమారుగా 60 ఎం.ఎల్ నుంచి 100 ఎశ్రీ తక్కువ వచ్చే విధంగా ప్రోగ్రాం లో అమర్చిన చిప్ పని చేస్తుంది. లీగల్ మెట్రాలజి సిబ్బంది వేసిన సిళ్ళు వేసిన తేది నుండి తనిఖీ చేసిన తేదికి పెట్రోల్ బంకులలో సరాసరి 25 లక్షల లీటర్ల డీజల్ / పెట్రోల్ పంపుల నుండి అమ్మకాలు జరుగగా, ఈ లెక్కన ఒక సంవత్సరానికి 2,50,000 లీటర్ల డీజల్ / పెట్రోల్ తక్కువగా వేసి దాదాపుగా రెండుకోట్ల యాభై లక్షల రూపాయల మేరకు వినియోగదారులను మోసగించినారు. ఇది ఒక పెట్రోల్ పంపు నుంచి మాత్రమే ఇంత స్థాయిలో ప్రజలు మోసపోనట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా డిజిల్/పెట్రోల్ వినియోగదారులు వాహనాలు బంకు వద్దకు రాగానే, చిప్ అమర్చిన ఆజ వద్దకు వెళ్ళండి అని చేతులు ఊపి ఆ పంపు వైపునకు మళ్ళిస్తారనీ అధికారులు చెబుతున్నారు.

## ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి పాటుపాటుపడదాం

**టిడిపి నాయకులు బిజెపిని గుర్తించే స్థితిలో లేరు**
**కూటమిలో ఉన్న ప్రజా సమస్యలపై గళం విప్పండి**
**క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేస్తే భవిష్యత్తు మనదే**
**ప్రతి శక్తి ఇన్చార్జి పది మంది క్రియాశీలక సభ్యులను చేర్పించాలి**
**జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాల కార్యకర్తలకు పిలుపు**









కాజులూరు, మార్చి 8(శ్రీ చక్ర)ప్రతి బిజేపి కార్యకర్త ఐకమత్యంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాల సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన కాజులూరులో గల శ్రీరామ్ నగర్ కాలనీలోమండల బిజేపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఆడబాల సత్యనారాయణ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో బిజెపి పార్టీ ఉన్నప్పటికీ టిడిపి నాయకులు మాత్రం బిజెపి శ్రేణులను గుర్తించే పరిస్థితుల్లో లేరని అసహనం వ్యక్తం చేశారు.అలా గుర్తించాలంటే ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం పాటుపడి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా నిరూపించుకోవాలని కార్యకర్తలు సూచించారు. ఇందుకోసం ప్రతి శక్తి ఇన్చార్జి పదిమంది క్రియాశీలక సభ్యులను తప్పనిసరిగా నియమించాలని ఇది మన పార్టీ ఆదేశాలని ఆయన స్పష్టం చేశారు. ఆజులూరు మండల బిజెపి శ్రేణులక సత్తా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కాజులూరు మండల బిజెపి శ్రేణులకు ఆసత్తా ఉందని ఈ సందర్భంగాఅయన పేర్కొన్నారు. మండల బిజెపి మాజీ అధ్యక్షులు సలాది వీరబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మతపరమైన పార్టీ కాదని సిద్ధాంతపరమైన పార్టీ అని వీరబాబు స్పష్టం చేశారు . పార్టీలో ధర్మం అనేది ఉందని అందుకే మనం అలాంటి పార్టీలో ఉండటం అదృష్టంగా భావించాలన్నారు. బిజెపి నాయకులు అందరి సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. పార్టీలో క్రియాశీలక సభ్యులదే కీలకమైన పాత్రని ఆయన అన్నారు.మండల పోలింగ్ బూత్ ఇన్చార్జి కోన సత్యనారాయణ,నియోజకవర్గ కన్వీనర్ దూడల శంకర్ నారాయణ, కో కన్వీనర్ సలాది శేఖర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రొక్కాల సత్తిబాబు, జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి, తదితరులు సమావేశంలో తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం మండలానికి మొదటిసారిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సత్యనారాయణని మండల బిజెపి శ్రేణులు సంయుక్తంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్ ,, బిజెపి స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ దేవు పట్టాభి, కిసాన్ మోర్చ జిల్లా సెక్రెటరీ తలాటం వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్,,కార్యధర్శి బండారు సత్యనారాయణ,128వ బూత్ అధ్యక్షులు కోనమూరి సురేష్, చోడిశెట్టి మృత్యుంజయ, యాళ్ళ విశ్వేశ్వర రావు పంపన రాంబాబు, కొత్తూరు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## స్వయం ఉపాధి,స్వీయ నిర్ణయాల వైపు మహిళలు ముందుకు సాగాలి. డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.







రామచంద్రపురం, మార్చి 8(శ్రీచక్ర) స్వయం ఉపాధి, స్వీయ నిర్ణయాల వైపు మహిళలు ముందుకు సాగాలని మహిళలు ఎల్లప్పుడూ పూజ్యనీయులేనని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .స్థానిక గాంధీనగర్ ఒంటిమామిడి సెంటర్లో ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతి హెల్పింగ్ హాండ్స్ మరియు హెల్త్ అవేర్ సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగినవి వేట వృత్తిలో కొనసాగుతూ 11మంది పిల్లలను కానీ సుమారు వందమంది మనుమలు ముని మనవళ్లతో సాఫీగా జీవనం సాగిస్తున్నటువంటి జగన్నాధపురం వాసి శ్రీమతి అడదాడి మూలమ్మను అలాగే నర్సింగ్ వృత్తిలో సేవలందిస్తున్నటువంటి సరళ కుమారిని స్వీపింగ్ వృత్తిలో సేవలందిస్తున్న భవాని మరియు సర్పవరం కు చెందిన గృహిణి పద్మావతి వీరిని ఉచిత రీతిని సత్కరించడం జరిగింది మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు సాగుతున్నారు అలాగే చంద్రబాబునాయుడు డ్వాక్రాను ప్రవేశపెట్టి మహిళలు,ఉద్యోగ వ్యాపార రంగాల్లో ముందుకు వెళ్లాలని మంచి నిర్ణయంతో డ్వాక్రాన్ని తీసుకురావడం జరిగింది అలాగే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ తో పాటు కుట్టు శిక్షణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి చోటా కూడా ఈరోజు ప్రారంభించడం జరిగింది మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు మహిళలు స్వాలంబనతో స్వయం ఉపాధితో మంచిగా ముందుకు వెళ్లాలని, తర్ఫీదు పొందిన ప్రతి మహిళకు ఉచితంగా కుట్టుమిషన్ ఇచ్చే దిశగా కూడా చేయడంజరిగిం.ఈసందర్భంగా మహిళా మండలి అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో నాగమణి దుర్గ అనుష్క భవాని శ్రావణి తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## ఫ్రీ బస్సు పథకం...జిల్లాకే పరిమితం




నెల్లూరు, మార్చి 8(శ్రీచక్ర) , కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పై ఇచ్చిన మాటను తప్పనుందా?, తెలంగాణ లో ఈ పథకం కారణంగా ప్రభుత్వం పై తీవ్రమైన నెగిటివిటీ రావడాన్ని చూసి , మెల్లగా ఈ పథకానికి పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తుందా?, నేడు మంత్రి గుమ్మడి సంధ్య రాణిశాసన మండలి లో చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'ఉచిత బస్సు పథకం ఏ జిల్లాకు సంబంధించిన మహిళలు, ఆ జిల్లాలో పర్యటించడానికి మాత్రమే. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు పర్యటించడానికి కాదు, అలా మేము ఎప్పుడూ చెప్పలేదు' అంటూ ఆమె చెప్పుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇలా చేయలేదు. మహిళలకు తెలంగాణ లో ఒక చోట నుండి మరో చోటకు ఎక్కడికి వెళ్లినా ఉచితమే. దీని వల్ల లాభాలు కంటే నష్టాలే ఎక్కువ జరిగాయి. ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి.అందుకే పథకం ఎప్పటి నుండి అమలు చేయబోతున్నారు అనే దానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఈ పథకం పై ప్రభుత్వం విధి విధానాలు ఎలా ఉండబోతుందో ఈరోజు మంత్రి వ్యాఖ్యలతో అర్థం అవుతుంది. సూపర్ 6 లో ప్రస్తుతం సామజిక పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ పథకాలు అమలు అయ్యాయి. మిగిలిన పథకాలలో అత్యంత కీలకమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటివి మే నెల నుండి ప్రారంభించబోతున్నట్టు ఇప్పటికే అసెంబ్లీ లో పలు మార్లు కూటమి నేతలు అధికారికంగా ప్రకటించారు. మరి ఎంతమేరకు ఈ పథకాలను అమలు చేస్తారు?, ఇచ్చిన మాట మీద నిలబడుతారా లేదా అనేది చూడాలి. ఆరు నెలలు జనాలు కూడా ఈ పథకాల గురించి అడగలేదు. కొత్త ప్రభుత్వం కదా, కాస్త సర్దుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఉన్నారు. కానీ ఆరు నెలల తర్వాత ఈ పథకాలు గురించి అడగడం మొదలు పెట్టారు, జనాల్లో నెగెటివిటీ పెరిగింది.ఉచిత బస్సు ప్రయాణం పై ప్రభుత్వం మీద గట్టి ఒత్తిడి జనాలు చేయడం లేదు కానీ, 'తల్లికి వందనం' పథకం పై మాత్రం చాలా గట్టి ఒత్తిడి చేస్తున్నారు. ఎందుకంటే మాజీ సీఎం జగన్, ప్రభుత్వాన్ని స్థాపించిన ఆరు నెలలకు ఈ పథకాన్ని ప్రారంభించాడు. కానీ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలలు దాటి 9 వ నేలలోకి అడుగుపెడుతుంది. బడ్జెట్ లో ఈ పథకానికి ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని అమలు చేస్తే కూటమి కి తిరుగు ఉండదు. చేయకపోతే మాత్రం ఘోరమైన నెగటివిటీ ని ఎదురుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన నెగటివిటీ ఉందని రీసెంట్ గా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అందరికీ అర్థమైంది, కూటమి ప్రభుత్వం ఆ స్థాయికి వెళ్లకుండా జాగ్రత్త పడుతుందో లేదో చూడాలి.

## 8 కోట్లతో షర్మిల బెజవాడలో ఇల్లు

విజయవాడ మార్చి 8,(శ్రీచక్ర) ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇకపై ఆంధ్రప్రదేశ్ నుంచే పార్టీ కార్యక్రమాలు నడిపించనున్నారు. దాని కోసం విజయవాడలో ఇంటిని కొనుగోలు చేశారు. "ఆమె పూర్తిగా హైదరాబాద్‌లోనే ఉంటున్నారు క్యాడర్‌కు అందుబాటులో లేరు" అంటూ ప్రత్యర్థుల చేస్తున్న ఆరోపణలకు చెక్ పెట్టారు. ఇకపై పూర్తిగా విజయవాడలోనే ఉంటూ రాజకీయాలలు చేయబోతున్నారు. వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన నాటి నుంచి విజయవాడలో తగిన నివాసం కోసం వెతుకుతున్నారు. అయితే అటు ఆమె కుటుంబం నివాసం ఉండడంతోపాటు పార్టీ ముఖ్యలను కలిసేందుకు వీలుగా ఉండే ఇల్లు దొరకడం కష్టమైంది. చివరికి పోరంకి రోడ్‌లో కామినేని హాస్పిటల్ సమీపంలో ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లాను షర్మిల కొనుగోలు చేశారు. అటు సెక్యూరిటీ పరంగానూ కూడా ఇది ఎలాంటి ఇబ్బంది లేదని షర్మిల సన్నిహితులు చెబుతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ఇల్లు షర్మిలకు చాలా బాగా నచ్చిందని అంటున్నారు. ఈ డూప్లెక్స్ విల్లా నుంచే ఇకపై షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల జోరు పెంచబోతున్నారు. త్వరలోనే హైదరాబాద్ నుంచి విజయవాడకు మకాం మార్చేయనున్నారు షర్మిల. ఈ విల్లాను ఎనిమిది కోట్లు ఖర్చు పెట్టి కొన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై షర్మిల దృష్టి పెట్టారు. ఒకవైపు కూటమి, రెండోవైపు వైసీపీ ఉన్నప్పటికీ రెండూ కేంద్రంలో బీజేపీతో సన్నిహితంగా ఉంటున్నాయి. కాబట్టి వాటికి ఒక ఆల్టర్నేటివ్‌గా కాంగ్రెస్‌ని బలోపేతం చేయాలనేది షర్మిల ఆలోచనగా ఉంది. అందుకే రెండు పార్టీలపై వీలుచిక్కినప్పుడల్లా ఫైర్ అవుతూ ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు యత్నిస్తున్నారు. వైసిపి నుంచి బయటకు వచ్చే నాయకులను కాంగ్రెస్ వైపు ఆకర్షించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు షర్మిల. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలపై విశ్వాసం ఉంచిందని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఉగాది తర్వాత విజయవాడ నుంచే రాజకీయం నడపడానికి షర్మిల రెడీ అవుతున్నారు. షర్మిల విజయవాడలో ఉండకుండా అతిథిలా వచ్చి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారు. నేరుగా మీడియా ముందుకు రాకపోయిన గుసగుసలు మాత్రం వినిపిస్తున్నాయ. పార్టీలో ప్రత్యర్థులుగా ఉంటూ చేస్తున్న దుష్ప్రచారానికి కూడా షర్మిల చెక్ పెట్టేస్తున్నారు. అందుకే విజయవాడకు షిఫ్ట్ అవుతున్నారు. ఇప్పటి వరకు అన్న జగన్‌పై మాత్రమే పోరాడుతూ వచ్చారు షర్మిల. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై కూడా ఫోకస్ చేయాలని భావిస్తున్నారట.

## 27 రూపాయిలు ఎక్కువకు అమ్మినందుకు

### 27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా

రాజమండ్రి, మార్చి 8(శ్రీచక్ర) ,ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరిస్తుంటారు అధికారులు. ఈ క్రమంలో అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించిన హోటల్ యాజమాన్యానికి ఏకంగా రూ.27 లక్షల జరిమానా విధించారు. నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు ఉత్పత్తులు విక్రయించడం నేరమేనని, వినియోగదారులు తమ హక్కులు తెలుసుకుని న్యాయం కోసం ప్రశ్నించాలని అధికారులు సూచించారు.కుసుమ కళ్యాణ్ అనే వ్యక్తి హైదరాబాద్ ట్యూలిప్స్ గ్రాండ్ హోటల్ లో ఇటీవల 3 వాటర్ బాటిల్స్ కొన్నారు. వాస్తవానికి ఒక్కో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.20 కాగా, మూడు వాటర్ బాటిల్స్ ధర రూ.60 అవుతుంది. కానీ హోటల్ సిబ్బంది కస్టమర్ నుంచి అధికంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే 27 రూపాయలు అదనంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించడంపై కస్టమర కుసుమ కళ్యాణ్ కాకినాడలో వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. హోటల్ హైదరాబాదులో ఉన్న వినియోగదారుడు తన ప్రాంతం కాకినాడ కనుక, ఎక్కడైనా కేసులు వేయవచ్చు అని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ సభ్యురాలు సుశి తెలిపారు. ఒక్కో వాటర్ బాటిల్ నిర్ణీత రుసుము రూ.20 కాగా, కస్టమర్ నుంచి 29 రూపాయలు .. మొత్తం మూడు బాటిల్స్ కు రూ.87 తీసుకున్నారు హోటల్ సిబ్బంది. రూ.27 అదనగా తీసుకున్నారని.. ఇది అన్యాయమని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని హోటల్ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదని అధికారిణి సుశి తెలిపారు మెంట్‌కు రూ.27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా వినియోగదారుడికి 25000, హోటల్ యజమాన్యం కోర్టుకి 2000 చెల్లించాలని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు రఘుపతి, మెంబర్ సుశి ఆదేశించారు.

# స్పోర్ట్స్ న్యూస్

# కెప్టెన్‌గా రోహిత్‌కు అదే లాస్ట్ మ్యాచ్ కన్ఫామ్! – కొత్త వన్డే సారథి 'అతడే'!!

2027 వన్డే వరల్డ్ కప్ లక్ష్యంగా కొత్త జట్టును సిద్ధం చేయడంతో పాటు కొత్త సారథిని ఎంపిక చేయాలని బీసీసీఐ కసరత్తులు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్ న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్ తర్వాత రోహిత్ తన వన్డే కెప్టెన్సీకి రిజైన్ చేస్తాడని ప్రచారం సాగుతోంది. అయితే ఫైనల్ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా అతడు వన్డే సారథ్య బాధ్యతల నుంచి తప్పుకోవడం దాదాపుగా ఖాయమని టైమ్స్ ఆఫ్ ఇండియా తన కథనంలో



పేర్కొంది. ఫైనల్ మ్యాచ్ తర్వాత రోహిత్ కెప్టెన్సీపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకుంటుందట. మరోవైపు ఈ తుది పోరు తర్వాత రోహిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తాడో లేదో ఇంకా స్పష్టత రాలేదు. కెప్టెన్సీకి బై చెప్పాక అతడు ఆటగాడిగా కొనసాగుతాడో లేదో అనే తీవ్రంగా చర్చ సాగుతోంది. ఇదే సమయంలో వన్డే కొత్త కెప్టెన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. యంగ్ ఓపెనర్ గిల్ నెక్ట్స్ టీమిండియా వన్డే కెప్టెన్ గా ఎంపికవుతాడని అని ప్రచారం సాగుతోంది. వన్డేలో అతడికి మంచి రికార్డే ఉంది. రీసెంట్ గానే అతడు వైస్ కెప్టెన్ గా కూడా నియమితుడయ్యాడు. గత నెలలో ఇంగ్లాండ్ పై మూడు మ్యాచుల వన్డే సిరీస్ లో గిల్ వైస్ కెప్టెన్ గా ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఇదే బాధ్యతలను కొనసాగిస్తున్నాడు. వన్డేల్లో తాత్కాలిక కెప్టెన్ గానూ వ్యవహరించాడు. టీ20ల్లో ఫుల్ టైమ్ కెప్టెన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు గిల్. అతడి సారథ్యంలో జింబాబ్వేపై ఐదు మ్యాచులో టీ20సిరీస్ లో 4–1తేడాతో భారత్ గెలిచింది. కాబట్టి కచ్చితంగా అతడు సారథిగా సరైన వాడని క్రికెట్ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ముంబై ఇండియన్స్ అభిమానులకు బ్యాడ్ న్యూస్

ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్. ఐపీఎల్ 2025కు ముందు ముంబై ఇండియన్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వెన్ను నొప్పి నుంచి ఇంకా కోలుకోలేదని తెలుస్తోంది. దీంతో ఐపీఎల్ కు తొలి రెండు వారాల పాటు బుమ్రా దూరం కానున్నాడని సమాచారం. ముంబై ఇండియన్స్ ఆడే తొలి నాలుగైదు మ్యాచ్ లకు జస్ప్రీత్ బుమ్రా మిస్ అవుతాడని తెలుస్తోంది. ఏప్రిల్ లో ముంబై ఇండియన్స్ జట్టులో చేరే అవకాశం ఉంది. వెన్ను గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన బుమ్రా.. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(ఊాఇ)లో కోలుకుంటున్నాడు. బుమ్రా గాయంతోనే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఐపీఎల్ ప్రారంభంలో బౌలింగ్ చేయగలడని చెప్పడం అసాధ్యం. ప్రస్తుత పరిస్థితి ప్రకారం ఏప్రిల్




మొదటి వారం ముంబై ఇండియన్స్ జట్టులోకి తిరిగి రావచ్చని సమాచారం. బుమ్రా ఇంకా పూర్తి బలంతో బౌలింగ్ చేయడం ప్రారంభించలేదని నివేదిక వెల్లడించింది. వైద్య బృందం క్రమంగా బుమ్రాకు పనిభారాన్ని, తీవ్రతను పెంచుతోంది. కొన్ని రోజుల పాటు ఎటువంటి అసౌకర్యం లేకుండా బుమ్రా బౌలింగ్ చేసే వరకు వైద్య బృందం అతడిని పర్యవేక్షించనుంది. లక్నో సూపర్ జెయింట్స్ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ కూడా ఏప్రిల్‌లో ఐపీఎల్‌లో చేరే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఐదు టెస్టుల కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఇంగ్లాండ్ లో వీలైనన్ని ఎక్కువ టెస్టులకు బుమ్రాను ఫిట్ గా ఉంచడమే లక్ష్యం. ఇంగ్లాండ్ లో భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్ గా ఉంటాడా లేదా అనేది ఇంకా నిర్ధారించబడలేదు. కానీ రోహిత్ తర్వాత సెలెక్టర్లు యువ కెప్టెన్ ను ఎంపిక చేయకపోతే జట్టును నడిపించడానికి బుమ్రానే ముందు వరుసలో ఉంటాడు.

## ఒకే ఒక్కడు.. ఐసీసీ ఫైనల్స్‌లో సెంచరీ బాదిన ఏకైక భారత బ్యాటర్ 'అతడే'

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 చివరి అంకానికి చేరుకుంది. ఫైనల్ మ్యాచ్ మార్చి 9న న్యూజిలాండ్ – భారత్ జట్ల మధ్య జరగనుంది. అయితే ఈ ప్రతిష్టాత్మక ట్రోఫీలో శతకాల మోత మోగుతోన్న సంగతి తెలిసిందే. టోర్నీ ప్రారంభం నుంచి ప్రతీ మ్యాచ్ లోనూ బ్యాటర్లు దాదాపుగా కనీసం ఒక్క సెంచరీ అయినా బాదేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే రచిన్ రవీంద్ర, జోస్ ఇంగ్లిష్, తౌహిద్ హృదోయ్, బెన్ డకెట్, జో రూట్, ఇబ్రహీం జద్రాన్, రియాన్ రికెల్టన్, డేవిడ్ మిల్లర్, విరాట్ కోహ్లీ, టామ్ లాథమ్, విల్ యంగ్, గిల్.. వీరంతా శతకాలతో విజృంభించారు. దీంతో ఇప్పుడు ఫైనల్ లోనూ



భారత్ – కివీస్ జట్ల ఆటగాళ్లు సెంచరీ నమోదు చేస్తారని అంతా అంచనా వేస్తున్నారు. భారత్ నుంచి కోహ్లీ, రోహిత్, గిల్ శతకాలు బాదే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భావిస్తున్నారు. ఇదే సమయంలో న్యూజిలాండ్ సంచలనం రచిన్ రవీంద్ర శతకం బాదుతాడని అభిప్రాయపడుతున్నారు. మరి ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్స్ లో భారత్ తరఫున సెంచరీలు బాదిన వీరులు ఎంతమంది ఉన్నారో తెలుసా?.. ఒకే ఒక్కడు ఉన్నాడు. అతడే మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ. ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్స్ లో ఇప్పటివరకు దాదా మినహా ఎవరు సెంచరీలు చేయలేదు. ఐసీసీ ఫైనల్స్ లో భారత్ – న్యూజిలాండ్ రెండు సార్లు తలపడ్డాయి. మొదటిసారి 2000 ఐసీసీ నాకౌట్ ట్రోఫీ ఫైనల్ లో పోటీపడ్డాయి. ఈ పోరులో భారత్ పై న్యూజిలాండ్ విజయాన్ని అందుకుంది. అప్పుడు భారత జట్టుకు గంగూలీ సారథిగా వ్యవహరించాడు. ఈ పోరులో మొదట బ్యాటింగ్ కు దిగిన భారత జట్టు 50 ఓవర్లలో 264/6 చేసింది. గంగూలీ 117 సెంచరీతో చెలరేగాడు. సచిన్ టెండూల్కర్ 69 పరుగులు చేశాడు. మిడిలార్డర్ లో రాహుల్ ద్రావిడ్, వినోద్ కాంబ్లీ, యువరాజ్ సింగ్ నిరాశ పరిచారు. అనంతరం భారత జట్టు నిర్దేశించిన లక్ష్యాన్ని కెయిర్న్స్ (113 బంతుల్లో 102) శతకం సాయంతో న్యూజిలాండ్ ఛేదించి విజయాన్ని సాధించింది.


# టీమిండియాకు ఆ ఇద్దరితోనే ముప్పు: దినేశ్ కార్తీక్



హైదరాబాద్: ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్–న్యూజిలాండ్ తలపడుతున్నాయి. కివీస్ జట్టు స్టార్ ఆటగాళ్లతో బలంగా కనిపిస్తుండడంతో ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా సాగనుంది. ఈ నేపథ్యంలో భారత మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ సలహాలు ఇచ్చాడు. న్యూజిలాండ్ జట్టులో మిచెల్ శాంట్నర్ బౌలింగ్‌లో జాగ్రత్తగా ఆడాలని సూచించాడు. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై శాంట్నర్ చెలరేగుతాడని హెచ్చరించాడు. కేన్ విలియమ్సన్‌ను త్వరగా ఔట్ చేస్తే భారత్ గెలిచినట్టేనని చెప్పాడు. ఈ ఇద్దరుతోనే టీమిండియాకు ముప్పు ఉందన్నారు. దుబాయ్ పిచ్‌లు ఎక్కువగా స్పిన్‌కు అనుకూలిస్తాయని, శాంట్నర్ తన స్పిన్ మాయతో టీమిండియా బ్యాటర్లను బోల్తా కొట్టిస్తాడని ఆయన హెచ్చరించాడు. శాంట్నర్ మంచి కెప్టెన్ కావడంతోపాటు లాథమ్ లాంటి ఆటగాళ్లపై ఎక్కువ నమ్మకం ఉంచాడని తెలియజేశారు. ఛాంపియన్ ట్రోఫీలో ఉత్తమ జట్టు భారతేనని, అత్యుత్తమ జట్టు న్యూజిలాండ్‌పై గెలువాలని ఆకాంక్షించారు. ఒత్తిడి ఎక్కువ ఉంటే మ్యాచ్‌లలో కివీస్ గెలుపు ఎక్కువగా ఉందని డికె పేర్కొన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ దశలో కివీస్‌ను భారత్ ఓడించడం కలిసి వచ్చే అంశం అని ప్రశంసించారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు ముందు టీమిండియాకు షాక్..!

భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ కి గాయమైంది. శుక్రవారం ప్రాక్టీస్ సెషన్ సందర్భంగా ఫాస్ట్ బౌలర్‌ను ఎదుర్కొంటున్న కోహ్లీ మోకాలి కింది భాగంలో బంతి బలంగా తగిలింది. దాంతో ఆయన ప్రాక్టీస్ నుంచి



తప్పుకోవాల్సి వచ్చింది. వెంటనే టీమ్ ఫిజియో బృందం కోహ్లీకి గాయమైన చోట నొప్పిని తగ్గించే స్ప్రే కొట్టి, బ్యాండేజీ వేశారు. గాయం కొంచెం బాధిస్తున్నప్పటికీ కోహ్లీ ప్రాక్టీస్ సెషన్ ముగిసేవరకు పరిశీలిస్తూ గ్రౌండ్‌లోనే ఉన్నాడు. గాయం పెద్దగా నొప్పేం లేదని తన టీమ్‌మేట్స్‌కు, టీమ్ సపోర్టింగ్ స్టాఫ్‌కు కోహ్లీ చెప్పడం కనిపించింది. ఆ తర్వాత భారత్ కోచింగ్ సిబ్బంది కోహ్లీ గాయంపై క్లారిటీ ఇచ్చారు. కోహ్లీకి తగిలింది తీవ్ర గాయమేమీ కాదని, ఫైనల్ మ్యాచ్ ఆడేందుకు ఆయన పూర్తి ఫిట్‌గా ఉన్నాడని కోచింగ్ సిబ్బంది స్పష్టం చేశారు. కాగా, ఫైనల్లో న్యూజిలాండ్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు. ఎందుకంటే ఐసీసీ టోర్నమెంట్లలో భారత్–న్యూజిలాండ్ 16 మ్యాచ్‌లలో తలపడగా అందులో న్యూజిలాండ్ 10–6 తేడాతో ఆధిక్యంలో ఉంది. దుబాయ్ వేదికగా భారత్–న్యూజిలాండ్ మధ్య ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

# ఐపీఎల్ టికెట్లపై తప్పుడు వార్తలు.. స్పందించిన హెచ్‌సీఏ అధ్యక్షుడు



ఐపీఎల్ 2025కి సంబంధించిన మ్యాచ్ టికెట్లన్ని అమ్ముడుపోయాయని.. క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు బ్లాక్‌లో అమ్ముకోవడం వలనే ఇలా జరిగిందంటూ మీడియా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు (హెచ్‌సీఏ) అర్శనపల్లి జగన్‌మోహన్ రావు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో.. ముంబైలో జరిగే మ్యాచ్‌కు టిక్కెట్లు అమ్ముడుపోతే హెచ్‌సీఏకు ఏం సంబంధం అంటూ ఆయన మీడియాను ప్రశ్నించారు. అలాగే హైదరాబాద్ మ్యాచ్ టిక్కెట్లను విక్రయించేది బుక్‌మై షోలో కాదని.. జొమాటోకి చెందిన డిస్ట్రిక్ యాప్‌లో అని తెలిపాడు. సన్‌రైజర్స్ ఆడే తొలి రెండు మ్యాచ్‌ల టిక్కెట్లు ఇప్పటికే డిస్ట్రిక్ యాప్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. టికెట్ల విషయంలో మిడిమిడి జ్ఞానం, సమాచారంతో వార్తలు ప్రసారం చేసి అభిమానులను ఆందోళనకు గురి చేయవద్దని వెల్లడించారు. అలాగే ఐపీఎల్ మ్యాచ్ టిక్కెట్లపై అధికారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌ది ఉంటుందని హెచ్‌సీఏ ఉండదని.. బీసీసీఐ, హెచ్‌సీఏ ఐపీఎల్ ఏర్పాట్లను పరిశీలిస్తుంది కానీ టిక్కెట్లు విక్రయించదని తెలిపాడు. ఉద్దేశపూర్వకంగా హెచ్‌సీఏ ప్రతిష్ఠను మసకబారిస్తే ఉపేక్షించేది లేదు. దేశంలోనే హెచ్‌సీఏను ఒక రోల్ మోడల్‌గా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాం. ఐపీఎల్ టిక్కెట్ల దందా అని హెచ్‌సీఏపై తప్పుడు వార్తలు ప్రసారం చేసిన చానెళ్లకు లీగల్ నోటీసులిస్తాం. కొందరిచ్చే తప్పుడు సమాచారంతో హెచ్‌సీఏపై బురదజల్లితే న్యాయపరంగా చర్యలు తీసుకొంటాం అంటూ జగన్ మోహన్ వార్నింగ్ ఇచ్చాడు. టీటీడీ విడుదల చేసే రూ.300ల టిక్కెట్లు వెంటనే అయిపోతే ఇలానే వ్యవహరిస్తారా?. తక్కువ ధర టిక్కెట్లను విద్యార్థులు, యువతలో ఎక్కువ డిమాండ్ ఉంటుంది కాబట్టి అవి త్వరగా విక్రయమవుతాయి. చివరగా టిక్కెట్ల విషయమై ఏమైనా అనుమానులుంటే సన్ రైజర్స్ యాజమాన్యం, సిబ్బంది, డిస్ట్రిక్ట్ జొమాటో యాప్ ప్రతినిధులను సంప్రదించిండంటూ హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు మీడియా ద్వారా చెప్పుకొచ్చాడు.


## వర్షంవల్ల ఫైనల్ మ్యాచ్ రద్దయితే విజేతగా నిలిచేదెవరు..?

బిగ్ ఫైట్ కు టీమిండియా సిద్ధమైంది. ఆదివారం ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ తో తలపడనుంది. గ్రూప్ దశ నుంచి ఓటమి అనేదే లేకుండా ఫైనల్‌కు దూసుకొచ్చిన రోహిత్ సేన.. ఇంకొక్క మ్యాచ్ గెలిస్తే ట్రోఫీని సొంతం చేసుకుంటుంది. ఇప్పటికే గ్రూప్ దశలో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా న్యూజిలాండ్‌ను ఓడించింది. ఫైనల్‌లో కూడా అదే పెర్ఫార్మెన్స్‌ను రిపీట్ చేయాలని రోహిత్ సేన భావిస్తోంది. అచ్చొచ్చిన దుబాయ్‌లో అదరగొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే వరుణుడు ఇప్పుడు రెండు జట్లను కలవరపెడుతున్నాడు. ఒకవేళ వర్షం కారణంగా ఫైనల్ మ్యాచ్ రద్దయితే వర్షం పడితే ఛాంపియన్‌గా ఎవరిని ప్రకటిస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కాగా ఇప్పటివరకైతే ఫైనల్ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఎదురయ్యే పరిస్థితి లేదని వాతావరణ నిపుణులు అంటున్నారు. పూర్తిగా 100 ఓవర్ల మ్యాచ్ సాధ్యమేనని చెబుతున్నారు. అయితే దుబాయ్‌లో ఈ మధ్య వాతావరణం అంచనాలకు అందని విధంగా మారిపోతోంది. ఈ నేపథ్యంలో ఒకవేళ వర్షం కురిసి మ్యాచ్ రద్దయితే పరిస్థితి ఏమిటి..? ఏ జట్టును విజేతగా ప్రకటిస్తారు..? వర్షం కారణంగా మ్యాచ్ రద్దవడం భారత్‌కు ప్లస్సా.. మైనస్సా..? అనే చర్చలు ఇప్పుడు ఊపందుకున్నాయి. అయితే ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ ఆదివారం మ్యాచ్ సాధ్యం కాకపోతే సోమవారం నిర్వహిస్తారు. మ్యాచ్ జరిగే ఆదివారంతోపాటు రిజర్వ్ డే అయిన సోమవారం కూడా ఐసీసీ రెండు గంటల అదనపు సమయాన్ని కేటాయించింది. అంటే వర్షం కారణంగా మ్యాచ్ సాధ్యం కాకపోతే అదనంగా మరో రెండు గంటలపాటు కూడా ఎదురు చూస్తారు. ఆ రెండు గంటల్లో కూడా మ్యాచ్ సాధ్యం కాకపోతే భారత్–న్యూజిలాండ్‌ను సంయుక్త విజేతలుగా ప్రకటిస్తారు. రెండు జట్లు ట్రోఫీని షేర్ చేసుకోవాల్సి ఉంటుంది. కానీ వరుణుడు ఏం చేస్తాడో చూడాలి..!



# మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..





కాకరకాయ ప్రపంచంలో అత్యంత ఇష్టపడే కూరగాయలలో ఒకటి కాదు, కానీ మీరు మీ ఆహారంలో చేర్చుకోగల అత్యంత పోషకమైన కూరగాయలలో ఇది ఒకటి. మీరు ఈ వింత చేదు కాకరకాయను కొన్ని రోజులు తినడం ప్రారంభిస్తే, దాని రుచి మీ నాలుకపై పెరగడం ప్రారంభించి, క్రమంగా మీరు దాని అభిమాని అవుతారు. కూరగాయల్లో ఒకటైన ఈ కాయ చేదుగా ఉన్నా, ఇందులోని ఔషధ గుణాలను చూసిన మన పెద్దలు ఎన్నో రోగాలకు ఔషధంగా వాడుతున్నారు. మధుమేహానికి సరైన ఔషధం మరియు ఆహారం. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాజా కాకరకాయ రసాన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి మరియు డయాబెటిస్‌కు సంబంధించిన లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా ఊబకాయం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్ మొదలైనవి.కాకరకాయ రుచి మనకు నచ్చకపోయినా, అందులోని విలువైన పోషకాలు విటమిన్ ఎ, బి మరియు సి పుష్కలంగా లభిస్తాయి. ఇది కాకుండా, కెరోటిన్, బీటాకెరోటిన్, లుటిన్, ఐరన్, జింక్, పొటాషియం, మెగ్నీషియం మరియు మాంగనీస్ వంటి ఫ్లేవనాయిడ్లు కూడా ఉన్నాయి. ఇది కాకుండా, పొట్లకాయ రసంలో అద్భుతమైన మొత్తంలో కరిగే ఫైబర్, రెట్టింపు కాల్షియం, పొటాషియం మరియు అధిక స్థాయి బీటా కెరోటిన్ వంటి పోషకాలతో నిండిన ఈ చేదు కాకరకాయ మీ బరువు తగ్గించే పనిని చాలా వేగవంతం చేస్తుంది. కాకరకాయ రసం కొవ్వు కణాలను నాశనం చేస్తుందని మరియు కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా మరియు పెరుగుదలను నిరోధిస్తుందని తాజా పరిశోధనలో తేలింది.కాకరకాయ ఊబకాయం చికిత్సకు సహజ ఏజెంట్‌గా సహాయపడుతుందని నిర్ధారించారు. కాబట్టి మీరు ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి నిమ్మరసం లేదా ఇతర డిటాక్స్ డ్రింక్స్ తీసుకుంటే, ఒకసారి దాని స్థానంలో కాకరకాయ రసం తీసుకోండి. అది ఎలా పనిచేస్తుందో చూడండి. కాకరకాయ రసం స్థూలకాయాన్ని ఎలా తగ్గించగలదో ఈ కథనంలో తెలుసుకుందాం.కాకరకాయలో మూడు ముఖ్యమైన లక్షణాలు మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. ముఖ్యముగా, ఇందులోని క్యారంటిన్ అనే పోషకం రక్తంలో గ్లూకోజ్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది, విసిన్ (పాలీపెప్టైడ్-పి) అనే పోషకం ఇన్సులిన్‌తో సమానమైన లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ రెండు లక్షణాలు టైప్ 2 డయాబెటిస్‌తో సహా అన్ని మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.టైప్ 2 మధుమేహ వ్యాధిగ్రస్తుల శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసినప్పటికీ, శరీరంలోని కణాలు దానిని ఉపయోగించడంలో విఫలమవుతాయి, కాబట్టి రక్తంలోని గ్లూకోజ్ ఉపయోగించకుండా బయటకు వెళ్లిపోతుంది. టైప్ 1 డయాబెటిస్ వారి శరీరంలో తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయదు. కాబట్టి గ్లూకోజ్ ఉపయోగించబడదు.ఎథ్నోఫార్మాకోల్జీ అనే మెడికల్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, క్రమం తప్పకుండా 2000 మిల్లీగ్రాముల కాకరకాయ రసాన్ని తీసుకునే టైప్ 2 డయాబెటిస్‌లో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు గణనీయంగా తగ్గాయి. అలాగే, కాకరకాయలోని వెజిటబుల్ ఇన్సులిన్ టైప్ 1 డయాబెటిక్స్ రక్తంలో ఇన్సులిన్ ప్రత్యామ్నాయంగా పని చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కెమిస్ట్రీ అండ్ బయాలజీ అనే మరో జర్నల్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, కాకరకాయ యొక్క చేదు రుచి మధుమేహ వ్యాధిగ్రస్తుల



ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు వారి రక్తం నుండి గ్లూకోజ్‌ను ఉపయోగించుకోవడంలో సహాయపడుతుంది మరియు గ్లైసెమిక్ సూచికను మెరుగుపరుస్తుంది.మధుమేహ వ్యాధిగ్రస్తులు మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ యాభై నుండి వంద మిల్లీలీటర్ల తాజా కాకరకాయ రసాన్ని తీసుకోవడం మంచిది. అంటే, సుమారు 900 మిల్లీగ్రాముల సాంద్రీకృత కాకరకాయ రసాన్ని లేదా 10-50 ఎక్రీ/రోజు టింక్చర్ యొక్క ఔషధ మోతాదును తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కాకరకాయ రసం తీసుకోవడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు:కాకరకాయలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయి. ఇది గుండెపోటు మరియు స్ట్రోక్ అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది. కాకరకాయ కూడా రక్తపోటును ఆరోగ్యకరమైన పరిమితుల్లో ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలోకి వచ్చే సోడియం లవణాలు రక్తపోటును ప్రభావితం చేయనందున ఇది సాధ్యమవుతుంది.కాకరకాయ రసం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది మరియు



కాలేయానికి సంబంధించిన వివిధ సమస్యల నుండి రక్షిస్తుంది. ఒక పరిశోధన ప్రకారం, కాకరకాయ రసం తీసుకోవడం కాలేయం యొక్క యాంటీఆక్సిడెంట్ కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది.కాకరకాయ రసంలోని యాంటీ ఆక్సిడెంట్ గుణం అనేక యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంది, అలర్జీలను నయం చేస్తుంది మరియు కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే, ఇందులోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఆరోం-నష్టపరిచే ఆక్సిజన్ రాడికల్స్‌ను నివారిస్తాయి మరియు కణాలు సరిగ్గా పనిచేయడంలో సహాయపడతాయి. ఈ జ్యూస్‌లోని యాంటీ క్యాన్సర్ మరియు యాంటీ ట్యూమర్ లక్షణాలు ప్రోస్టేట్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ మరియు సర్వైకల్ క్యాన్సర్ వ్యాప్తి చెందకుండా నిరోధిస్తాయి.కాకరకాయ రసంలో విటమిన్లు, ఖనిజాలు మరియు కరిగే ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఈ కరిగే ఫైబర్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది మరియు కడుపు నిండిన అనుభూతిని కలిగించడం ద్వారా అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. అలాగే విటమిన్లు మరియు ఖనిజాలు జీవరసాయన ప్రక్రియను వేగవంతం చేస్తాయి. అలాగే, ఇందులో కేలరీలు, కొవ్వు మరియు కార్బోహైడ్రేట్లు చాలా తక్కువగా ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.కాకరకాయ రసాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి శుక్లాలు వంటి దృష్టి సంబంధిత సమస్యలు నయమవుతాయి. ఈ జ్యూస్‌లోని బీటా కెరోటిన్ మరియు విటమిన్ ఎ కళ్లకు మేలు చేస్తుంది మరియు కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కళ్ల చుట్టూ ఉన్న నల్లటి వలయాలను సరిచేయడంలో కూడా కాకరకాయ రసం సహాయపడుతుంది.కాకరకాయ రసంలో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు చర్మ స్థితిస్థాపకతను పెంచుతాయి, వృద్ధాప్య సంకేతాలను ఆలస్యం చేస్తాయి మరియు ఫైన్ లైన్స్ కనిపించకుండా చేస్తాయి. ఇది మొటిమలు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి సమస్యల నుండి చర్మాన్ని కాపాడుతుంది మరియు హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి కూడా రక్షిస్తుంది. కాకరకాయ రసాన్ని తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం మరియు చివర్లు చీలిపోవడం నివారించి జుట్టుకు బలం చేకూరుతుంది.ఈ రసాన్ని మితంగా తీసుకోవాలి. అతిగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి మరియు విరేచనాలు వస్తాయి. గర్భిణీ స్త్రీలు చాలా తక్కువ మొత్తంలో మాత్రమే తీసుకోవాలి, ఎందుకంటే ఇది గర్భాశయాన్ని ఉత్తేజపరుస్తుంది మరియు అకాల పుట్టుకకు దారితీస్తుంది.

## ఈ వేసవికాలంలో చర్మం చల్లగా ఉండటానికి సూపర్ ఫేస్ ప్యాక్!



వేసవి ప్రారంభంతో, చాలామంది ఎండలో వెళ్ళడానికి భయపడుతున్నారు. ఏప్రిల్, మేనెల్లో ఎండలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, ఈ సమయంలో ఆరోగ్యంతో పాటు, చర్మ సంరక్షణ కూడా ముఖ్యమే. మీరు ఎండలో వెళ్ళినప్పుడు, మీరు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, చర్మం బర్న్ అవుతుంది. ఇంకా వేసవిలో చెమట కారణంగా చర్మ రంధ్రాలు మూసుకోవడం, చర్మ రంగు మారడం, వాపు వంటి సమస్యలు ఉంటాయి.అంతేకాక, ఎండలకు చర్మ రంగులో కూడా మార్పు వస్తుంది. చర్మం బర్న్ అయినట్లు, నల్లగా స్కిన్ టాన్ ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి, చర్మ కణాలను చల్లగా మరియు రిఫ్రెష్ చేయడానికి వేసవిలో కొన్ని ఫేస్ ప్యాక్‌లను ఉపయోగించడం మంచిది. అందుకోసం చర్మాన్ని చల్లటి నీటితో శుభ్రపరుచుకోవడం మరియు శరీరాన్ని చల్లగా ఉంచడం మాత్రమే సరిపోదు. వీటి నివారణకు ఇంట్లోనే కోల్డ్ మాస్క్ లను ఉపయోగించవచ్చు.ఎండాకాలంలో మీ చర్మం చల్లగా ఉండటానికి సహాయపడే ఫేస్ ప్యాక్‌లు ఇక్కడ ఉన్నాయి. పండ్లు శరీరాన్ని చల్లబరుస్తున్న పండ్ల మాదిరిగా చర్మానికి చల్లగా సహాయపడతాయి. సాధారణ పదార్థాలతో చర్మం కోసం ఫేస్ ప్యాక్ ఎలా ఉంచాలో చూద్దాం..మామిడి వేసవిలో లభిస్తుంది. 1 టేబుల్ స్పూన్ మామిడి గుజ్జు తీసుకొని, 1 టేబుల్ స్పూన్ గోల్డ్ క్రీమ్, 1 టేబుల్ స్పూన్ చల్లని పాలు వేసి ముఖం, చేతులు మరియు కాళ్ళను కడగాలి. ఇది వేసవిలో చర్మం చల్లగా ఉంచడంలో సహాయపడుతుందిమీరు ఎక్కువ కాలం జీవించాలనుకుంటున్నారా?: అత్యధిక ఆయుర్దాయం ఉన్న 4 దేశాలు ఇవే!మీరు ఎక్కువ కాలం జీవించాలనుకుంటున్నారా?: అత్యధిక ఆయుర్దాయం ఉన్న 4 దేశాలు ఇవే!పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. వేసవిలో పుచ్చకాయ కొనుగోలు చేసే వారి సంఖ్య అత్యధికం. మీ ఇంటిలో పుచ్చకాయ ఉంటే, 1/2 కప్పు పుచ్చకాయ గుజ్జు 1 టేబుల్ స్పూన్ పెరుగుతో కలపండి, ముఖం, చేతులు మరియు కాళ్ళపై రుద్దండి మరియు చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.చినీఎవని'బ ఆజీఎ 2023: మహిళా సీనియర్ న్యాయవాదుల సంఖ్య మరీ ఇంత తక్కువా? గణాంకాలు ఏం చెబుతున్నాయంటే..చినీఎవని'బ ఆజీఎ 2023: మహిళా సీనియర్ న్యాయవాదుల సంఖ్య మరీ ఇంత తక్కువా? గణాంకాలు ఏం చెబుతున్నాయంటే..అరటిపండును మెత్తగా పేస్ట్ చేసి ముఖం , కాళ్ళు, చేతులకు అప్లై చేసి మర్దన చేయాలి. ఇది వేసవిలో చర్మం చల్లగా ఉండటానికి సహాయపడుతుంది.మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..కలబంద రసం నాలుగు టేబుల్ స్పూన్లు, అందులోనే ఒక టేబుల్ స్పూన్ పెరుగు కలిపి , ముఖానికి మెడకు , చేతులకు అప్లై చేస్తే మంచి ఫలితం ఉంటుంది. వేసవిలో చర్మాన్ని చల్లగా ఉంచుతుంది.

## తెల్ల జుట్టును నల్లగా మార్చే న్యాచురల్ హెయిర్ ప్యాక్ లు ..!!

నేటి యువతలో చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గ్రే హెయిర్. బాల్యంలో లేదా యుక్తవయస్సులో జుట్టు తెల్లగా కలిగి ఉండటం వారిని చాలా ఇబ్బందులకు గురిచేసే విషయం. అయితే, ఇవేమీ పరిష్కరించలేని సమస్యలు కావు. నేచురల్‌గా గ్రే హెయిర్‌ను తిరిగి నల్లగా మార్చడానికి అనేక మార్గాలు ఉన్నాయి. తలపై పదే పదే బ్లీచింగ్ లేదా కెమికల్స్ అప్లై చేయడం వల్ల రంగు మొత్తం తొలగిపోతుందని బ్యూటీషియన్ నిపుణులు అంటున్నారు.జుట్టుకు రసాయనాలు పూస్తే, జుట్టు పెరుగుదల మరియు నాణ్యత తగ్గుతుంది. అలాగే మరింత జుట్టు నెరవడానికి దారితీస్తుంది. నేచురల్ రెమెడీస్ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ కలిగించకుండా మీ జుట్టు పెరుగుదలకు మరియు జుట్టు ఆరోగ్యానికి సహాయపడతాయి. యుక్తవయస్సు రాకముందే జుట్టు నెరిసిపోతున్నవారు? ఇప్పటికే తెల్ల జుట్టు ఉన్న వారు కూడా ఈ క్రింద పరిచయం చేసిన హోం రెమెడీస్ ను ఎలా ఉపయోగించాలో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.అకాల బూడిద జుట్టుకు అనేక కారణాలు ఉన్నాయి. జన్యుశాస్త్రం నుండి పర్యావరణ కారకాల వరకు అనేక అంశాలు ఉండవచ్చు.వంశపారంపర్యత: పురుషులు, మహిళలు మరియు పిల్లలలో జుట్టు అకాల నెరిసిపోవడానికి ప్రధాన మరియు సాధారణ కారకాల్లో ఒకటి. చరిత్రలో మీరు దీనిని అనుసరించే అవకాశం



ఎక్కువగా ఉంది. బూడిద లేదా తెల్లటి జుట్టు జన్యువరంగా సంక్రమిస్తుంది.గర్భధారణ సమయంలో ఒత్తిడి చాలా నష్టాన్ని కలిగిస్తుందా? దానికి సింపుల్ సొల్యూషన్గర్భధారణ సమయంలో ఒత్తిడి చాలా నష్టాన్ని కలిగిస్తుందా? దానికి సింపుల్ సొల్యూషన్స్మెలనోసైట్స్ అని పిలువబడే జుట్టు మూలాల్లోని కణాలు రెండు పిగ్మెంట్లను ఉత్పత్తి చేస్తాయి. ఈ రెండు వర్ణద్రవ్యం అణువులు, పియోమెలనిన్ మరియు యూమెలనిన్, మానవులకు వారి సహజ జుట్టు రంగును అందిస్తాయి. కానీ కాలక్రమేణా ఇవి సెల్ ఉపరితలంపై మెలనోజోమ్‌ల ఉత్పత్తి ద్వారా క్రమంగా తగ్గుతాయి. అందువల్ల, జుట్టు యొక్క రూపాన్ని బూడిదరంగు లేదా తెల్లగా మారవచ్చు.ఒత్తిడి అనేది ఎవరినైనా ఎప్పుడైనా ప్రభావితం చేసే విషయం. మీరు అనుభవిస్తున్న ఒత్తిడితో, మీ శరీరం ఎలా అనిపిస్తుంది మరియు ఎలా ఉంటుందో మీరు శ్రద్ధ వహించాలి. ఈ రకమైన అసౌకర్యం కింద మీలో ఎలాంటి మూడ్‌లు లేదా ప్రవర్తనలు ఉత్పన్నమవుతాయో కూడా ఇది నిర్ణయిస్తుంది. ఇది భావోద్వేగ, శారీరక లేదా రెండూ కావచ్చు.విటమిన్ ః-12 నాడీ వ్యవస్థ ఆరోగ్యం, మెదడు పనితీరు మరియు గుండె కండరాల అభివృద్ధిని ప్రోత్సహించే అవసరమైన మరియు అవసరమైన విటమిన్. ఇది ఎర్ర రక్త కణాలను తయారు చేయడంలో కూడా సహాయపడుతుంది. మన శరీరాలు ఎక్కువగా నీరు (సుమారు 90 శాతం), చేపలు లేదా మాంసంలో లభించే ప్రోటీన్లు మరియు రక్తపోటును నియంత్రించడానికి పొటాషియం వంటి ఖనిజాలతో తయారు చేయబడినందున మనకు ఇది అవసరం.బ్లాక్ టీ హెయిర్ మాస్క్: బ్లాక్ టీ ని మీ తలకు ఉపయోగించడం ద్వారా త్వరలో మీరు మార్పులు చూస్తారు. తలస్నానం చేసిన తర్వాత తలారా బ్లాక్ టీ వాటర్ పోసుకోవడం వల్ల తెల్ల జుట్టు కూడా తిరిగి నల్లగా మారుతుంది. అంతే కాదు జుట్టుపై బ్లాక్ టీ పడగానే జుట్టు మంచి షైనింగ్ తో న్యాచురల్ గా మెరుస్తుంటుంది.కొబ్బరి నూనె తర్వాత మంచి బ్యూటీ బెనిఫిట్స్ కలిగినది బాదం నూనె. చాలా మొండిగా మారిన తెల్లజుట్టను నివారించడానికి బాదం నూనెను గోరువెచ్చగా వేడి చేసి తలకు అప్లై చేసి బాగా మసాజ్ చేయండి. ఈ నూనెలో ఉండే విటిమన్ ఇ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. తెల్లజుట్టును నివారిస్తుంది.తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఒక బంగాళదుంపను తీసుకుని ఉడికించి , ఆ నీటితో జుట్టును శుభ్రం చేసుకోండి. దీని తర్వాత కొద్దిగా పెరుగును తలకు పట్టించి 10 నిముషాల తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయండి.జుట్టు మూలాల నుండి వెంట్రుకల పొడవునా బ్లాక్ కాఫీని అప్లై చేయండి. ఇలా చేయడం వల్ల నల్ల జుట్టు తెల్లగా మారుతుంది. ఈ చిట్కాతో జుట్టు నల్లగా మారడానికి కొంచెం ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఇది సురక్షితమైనది. ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.యాను నీటిలో వేసి ఉడికించి, వాటిని మెత్తగా పేస్ట్ చేయాలి. దీన్ని నేరుగా జుట్టుకు అప్లై చేయండి. ఈ రెమెడీని నెలలో మూడు సార్లు చేస్తే మీ తెల్ల జుట్టు బ్లాక్ గా మరియు బ్యూటిఫుల్ గా మారుతుంది.కొబ్బరి నూనె యొక్క అద్భుతమైన ప్రయోజనాలన్నీ మీకు తెలుసు. ఎక్కువగా మనం రోజూ జుట్టుకు కొబ్బరినూనె రాసుకుంటాం. కొబ్బరి నూనెతో కరివేపాకును ఉపయోగించండి. ఇది జుట్టు పెరుగుదల మరియు పోషణలో సహాయపడే చాలా ప్రభావవంతమైన సమ్మేళనం. ఈ మాయిశ్చరైజింగ్ ట్రీట్‌మెంట్ ఉపయోగించిన తర్వాత మీ తలకు మసాజ్ చేయండి. ఇది మీ జుట్టును నల్లగా మారుస్తుంది.అకాల బూడిదను నివారించడానికి ఉల్లిపాయలు పురాతన నివారణలలో ఒకటి. మరియు ఇది ఎల్లప్పుడూ మీ జుట్టు సంరక్షణ దినచర్యలో ఒక మూలవస్తువుగా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయలు బూడిద వెంట్రుకలను భర్తీ చేయడమే కాకుండా వాటి విటమిన్ సితో అద్భుతమైన మెరుపును కూడా జోడిస్తాయి.ఒకరి జుట్టుకు గోరింటను అప్లై చేసే ప్రసిద్ధ సంప్రదాయం సౌందర్య ప్రయోజనాల కోసం మాత్రమే కాదు, ఇది అకాల తెల్లజుట్టును నివారించడంలో కూడా సహాయపడుతుంది.


## తీవ్రమైన ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారా? ఐతే ఈ డైట్ ఫాలో అవ్వండి...

మన శరీరంలోని అనేక వ్యాధులకు వాపు, మంట కూడా కారణం. మీరు అనారోగ్యంతో ఉన్నప్పుడు లేదా మీ శరీరంలో వాపు ఉన్నప్పుడు, మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి చాలా పోరాడాలి. కొందరికి ఏదైనా ఆహారం లేదా ఔషధం తీసుకున్న వెంటనే మంట వస్తుంది. ఇది శరీరానికి హాని కలిగించే ఈ వాపు.అటువంటి దీర్ఘకాలిక మంటను ఎలా పరిష్కరించాలి? మనకు తరచుగా ఇన్‌ఫ్లమేటరీ ఇన్‌ఫెక్షన్లు రావడానికి కారణం మన శరీరంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు తక్కువగా ఉండడమే. కాబట్టి ఈ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ నేచర్‌ని పెంచుకోవడానికి మనం తప్పనిసరిగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్ ప్లాన్‌ను పాటించాలి. అందుకే మేము కొన్ని ఆహారాలను సిఫార్సు చేస్తున్నాము. ఈ ఆహారాలలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.వాపు ఉన్నవారు కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. వీటిలో ఇవి ఉన్నాయి: ప్రాసెస్ చేసిన మాంసాలు, చక్కెర ఆహారాలు మరియు పానీయాలు, వేయించిన తెల్ల రొట్టె, తెల్ల పాస్తా, కూరగాయల నూనె, సోయాబీన్ నూనె, గ్లూటెన్-రకం ఆహారాలు, ప్రాసెస్ చేసిన చిప్స్, ఆయిల్ ఫుడ్స్, అదనపు ఆల్కహాల్ మరియు ఇలాంటి కార్బోహైడ్రేట్ ఆహారాలను నివారించండి.మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్ మన శరీరంలో యాంటీఆక్సిడెంట్లను పెంచుతుంది మరియు సెల్ డ్యామేజ్‌ను నివారిస్తుంది. ఈ కణాలే వ్యాధి ప్రమాదాన్ని కలిగిస్తాయి. కాబట్టి యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ మీకు ఈ విధంగా ప్రయోజనం చేకూరుస్తుంది.దీర్ఘకాలిక మంటను కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌తో నయం చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాసిస్, ఇన్ఫ్లమేషన్, ఆస్తమా, పెద్దప్రేగు శోథ, మధుమేహం, ఊబకాయం, గుండె జబ్బులు, లూపస్, మెటబాలిక్ సిండ్రోమ్, హషిమోటోస్ వ్యాధి వంటి వ్యాధులను నివారిస్తుంది. స్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి ఈ 8రకాల ప్రొటీన్ ఫుడ్స్ తినండిస్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి ఈ 8రకాల ప్రొటీన్ ఫుడ్స్ తినండియాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ గ్రీన్స్, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్, చెర్రీస్, బ్లాక్ ఎండుద్రాక్ష, బ్రోకలీ, కాలీఫ్లవర్, బీన్స్, చిక్కుళ్ళు, గ్రీన్ టీ, రెడ్ వైన్, అవకాడో, ఆలివ్ ఆయిల్, కొబ్బరి, వాల్నట్, బాదం, పైన్ గింజలు, పిస్తాపప్పులు, పసుపు, బెరడు, ముదురు చాక్లెట్, సాల్మన్, సార్డినెస్ మొదలైనవి. శాఖాహార ఆహారం మరియు వాపు శాఖాహార ఆహారం మరియు వాపుశాఖాహార ఆహారం మరియు వాపు శాఖాహార ఆహారం మరియు వాపుశాకాహారులకు ప్లాస్మా ంం ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది మొత్తం ఆరోగ్యానికి సంకేతం మరియు తక్కువ మంటతో గుండె జబ్బులను నివారిస్తుంది. మీరు శాఖాహారం తీసుకున్నప్పుడు మంట తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మరియు ఈ రకమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌లో ఉన్నప్పుడు అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.



శ్రీచక్ర

ఆదివారం 09 మార్చి 2025




# మరోసారి వైరల్‌గా కొత్త జంట




అక్కినేని నాగ చైతన్య, శోభితల వివాహం గత ఏడాది డిసెంబర్ 4న వైభవంగా జరిగింది. అన్నపూర్ణ స్టూడియోలోని ఏఎన్నార్ విగ్రహం ముందు ఇరు కుటుంబాల సమక్షంలో ఈ వివాహం జరిగింది. చైతూ, శోభితల వివాహానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలో సోషల్ మీడియాలో దాదాపు రెండు వారాల పాటు వైరల్ అయ్యాయి. పెళ్లికి ముందు జరిగిన కార్యక్రమాలు, పెళ్లి తర్వాత జరిగిన కార్యక్రమాలు ఇలా ప్రతి సందర్భంలోనూ వీరిద్దరి ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి. తాజాగా మరోసారి వీరిద్దరి ఫోటో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తూ తెగ వైరల్ అవుతోంది. అక్కినేని ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేస్తున్నారు.నాగ చైతన్య, శోభిత చివరిసారిగా తండేల్ సినిమా ఈవెంట్ సందర్భంగా కనిపించారు. ఆ సమయంలో తీసిన ఫోటోలు, వీడియోలు సైతం వైరల్ అయ్యాయి. తాజాగా మరోసారి వీరిద్దరు ఒకే ఫ్రేమ్ లో కనిపించారు. ఇటీవలే తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని సొంతం చేసుకున్న నాగ చైతన్య విజయానందం లో ఉన్నారు. త్వరలోనే చైతూ కొత్త సినిమా షూటింగ్‌కి జాయిన్ కాబోతున్నారు. అంతకు ముందు భార్య శోభితతో కలిసి విదేశాలకు హాలీడే ట్రిప్‌కి వెళ్లినట్లు తెలుస్తుంది. అక్కడ సింపుల్‌గా నాగ చైతన్య, శోభిత ఇలా కూర్చుని తింటున్న ఫోటోలను క్లిక్ అనిపించారు. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ అవుతోంది. స్టైలిష్ లుక్‌లో నాగ చైతన్య కనిపించగా, శోభిత సింప్లీ సూపర్ అన్నట్లుగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరి జోడీ చూడ చక్కగా ఉందని, వీరిద్దరూ కలకాలం సంతోషంగా జీవితాన్ని సాగించాలని కోరుకుంటూ పలువురు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ పోస్టులు చేస్తున్నారు. నాగ చైతన్య, శోభిత జోడీని ఇలా చూసిన వారిలో చాలా మంది వీరిద్దరూ కలిసి ఒక సినివాలో నటిస్తే బాగుంటుంది కదా అనే ఆలోచన చేస్తున్నారు. కానీ ఇప్పట్లో వీరి కాంబోలో సినిమా వచ్చే అవకాశాలు లేవు. ఎందుకంటే శోభిత ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీగా ఉంది. అక్కడ సినిమాలు, సిరీస్‌ల్లో నటిస్తున్న విషయం తెల్సిందే.నాగ చైతన్య తండేల్ సినిమాతో మొదటి సారి వంద కోట్ల కలెక్షన్స్ క్లబ్‌లో చేరిన నేపథ్యంలో తదుపరి సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అందుకు తగ్గట్లుగానే చైతూతో కార్తీక్ వర్మ దండు ఒక సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. భారీ బడ్జెట్‌తో రూపొందబోతున్న ఈ సినిమాను నిర్మించబోతున్నారు. నాగ చైతన్యకు కథ బాగా నచ్చడంతో మరోసారి ఏడాది టైం కేటాయించేందుకు ఓకే చెప్పాడట. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా రూపొందబోతున్నట్లు సమాచారం అందుతోంది. తండేల్ తర్వాత మరో వంద కోట్ల సినిమా కోసం అక్కినేని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి కార్తీక్ వర్మ దండు ఆ ఎదురుచూపులకు తెర దించేనా చూడాలి.



# కయాదు సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా?

ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. రీసెంట్ గా డ్రాగన్ మూవీతో ఆడియన్స్ ను అలరించిన ఈ అస్సాం బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో బాగా బిజీ అయిపోయింది. డ్రాగన్ మూవీలో కయాదు అందానికి, చిలిపితనానికి యూత్ మొత్తం ఫిదా అయిపోయారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి. తక్కువ టైమ్ లోనే యూత్ మనసుల్ని కొల్లగొట్టి క్రష్ గా మారిన కయాదుకి సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా? రీసెంట్ గా తమిళనాడులోని ఓ ఈవెంట్ లో అమ్మడిని ఈ ప్రశ్న అడగ్గా అమ్మడు చెప్పిన ఆన్సర్ ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. తన సెలబ్రిటీ క్రష్ దళపతి విజయ్ అని, అందులో ఎలాంటి డౌట్ లేదని అమ్మడు తెలిపింది. దళపతి తన క్రష్ అని చెప్పిన కయాదు, విజయ్ సినిమాలన్నింటిలో తనకు తేరి సినిమా అంటే చాలా ఇష్టమని చెప్పింది. అంతేకాదు, అదే ఈవెంట్ లో కయాదు విజయ్ ఫేమస్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కు స్టేజ్ మీద డ్యాన్స్ వేసి అలరించింది. దీంతో విజయ్ ఫ్యాన్స్ ఆ వీడియోను వైరల్ చేస్తున్నారు. డ్రాగన్ మూవీ ప్రమోషన్స్ టైమ్‌లో టాలీవుడ్ లో తనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే ఇష్టమని చెప్పిన సంగతి తెలిసిందే. ముగిల్ పేటె అనే కన్నడ సినిమాతో సినీ



ఇండస్ట్రీకి పరిచయమైన కయాదు ఆ తర్వాత మలయాళంలో ఓ మూవీ చేసింది. అల్లూరి సినిమాతో టాలీవుడ్ లోకి ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన కయాదుకి ఆ సినిమా ఫ్లాప్ అవడంతో పెద్దగా గుర్తింపు రాలేదు. ఇప్పుడు డ్రాగన్ హిట్ అవడంతో అమ్మడికి ఒక్కసారిగా క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం కయాదు, విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# ప్రభాస్ కోసం దిల్ రాజు 'జటాయు'.. ప్లాన్ చేంజ్!

టాలీవుడ్‌లో ఎప్పుడూ కొత్త ప్రయోగాలకు సిద్ధమయ్యే నిర్మాతల్లో దిల్ రాజు ఒకరు. భారీ సినిమాలను ప్రొడ్యూస్ చేయడంలో ఎప్పుడూ ముందుండే ఆయన గతంలో దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణతో కలిసి జటాయు అనే ఫాంటసీ అడ్వెంచర్ ప్రాజెక్ట్ ప్లాన్ చేశారు. దీనిని విజయ్ దేవరకొండతో పాన్ ఇండియా లెవెల్‌లో రూపొందించాలని, భారీ బడ్జెట్‌తో తెరకెక్కించాలని నిర్ణయించారు. స్టోరీ పరంగానే కాకుండా ఈ సినిమా గ్రాండ్ విజువల్స్, కొత్త కాన్సెప్ట్‌తో యూనిక్ సినిమాగా ఉండబోతుందనే టాక్ వినిపించింది. కానీ కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ ముందుకెళ్లలేదు. స్క్రిప్ట్ లెవెల్ నుంచే జటాయు పట్ల దిల్ రాజుకు పూర్తిగా సంతృప్తికి రాలేదని సమాచారం. మోహనకృష్ణ ఇంద్రగంటి కథా కథనాలను ఎంతో జాగ్రత్తగా డెవలప్ చేస్తున్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా నిలబెట్టే విధంగా స్క్రీన్‌ప్లే లేదనే అభిప్రాయంతో దిల్ రాజు వెనక్కి తగ్గారని టాక్. స్క్రిప్ట్‌లో మరిన్ని మార్పులు చేయాలనుకుంటున్నా, కాంబినేషన్ ను నమ్మి అంత భారీ బడ్జెట్ పెట్టి రిస్క్ తీసుకోవడం సరైనదేమో అనే అనుమానాలు నిర్మాతలో మొదలయ్యాయి. అదే సమయంలో విజయ్ దేవరకొండ నటించిన లైగర్ చిత్రం భారీ స్థాయిలో ఫ్లాప్ అవ్వడం కూడా దిల్ రాజు నిర్ణయంపై ప్రభావం చూపింది. పాన్ ఇండియా రేంజ్‌లో వచ్చిన ఆ సినిమా పూర్తిగా విఫలమై, డిస్ట్రిబ్యూటర్లకు పెద్ద నష్టాన్ని మిగిల్చింది. దీంతో విజయ్ మీద అంత భారీ బడ్జెట్ పెట్టడం, ముఖ్యంగా ఒక ఫాంటసీ అడ్వెంచర్ తరహా సినిమాకు ఆయనని సెలెక్ట్ చేయడం సరైన నిర్ణయమా అనే డౌట్స్ నిర్మాతలో ఎక్కువయ్యాయి. దీంతో హీరోను మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. కేవలం హీరో మాత్రమే కాదు, డైరెక్టర్ ఎంపిక విషయంలోనూ దిల్ రాజు కొత్త ఆలోచనలో పడ్డారు. మోహనకృష్ణ ఇంద్రగంటి ఇప్పటి వరకు పెద్ద బడ్జెట్ సినిమాలు డీల్ చేయలేదు. ఆయన దర్శకత్వంలో వచ్చిన ఎ సినిమా కూడా మిక్స్డ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఓటీటీలో విడుదలైనా ప్రాజెక్ట్ మీద పెద్దగా హైప్ రాలేదు. దీంతో మోహనకృష్ణ దర్శకత్వంలో భారీ సినిమా చేయడం సేఫ్ కాదనే సలహాలు కూడా వచ్చాయట. ప్రస్తుతం దిల్ రాజు ఈ జటాయు ప్రాజెక్ట్‌ను పూర్తిగా కొత్త దారిలో తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కొత్త దర్శకుడు, కొత్త రైటర్స్‌తో కథను మరింత కమర్షియల్‌గా, భారీగా తీర్చిదిద్దే పనిలో ఉన్నారని టాక్. ఇప్పటికే స్క్రిప్ట్‌ను మరింత గ్రిప్పింగ్‌గా మలచేందుకు రైటర్స్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. కొత్త దర్శకుడిగా ఓ ఫ్రెష్ టాలెంట్‌ను తీసుకురావాలని, బిగ్ స్కేల్ విజువల్స్‌తో ఈ సినిమాను అత్యద్భుతంగా మలచాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారని ఫిల్మ్ నగర్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. దిల్ రాజు చాలా కాలంగా ప్రభాస్ తో సినిమా చేయాలని చూస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటి వరకు తగిన కథ దొరకక పోవడంతో ప్రాజెక్ట్ రాలేదు. ఇప్పుడు జటాయు కథతో ప్రభాస్‌ను అప్రోచ్ చేసే యోచనలో ఉన్నాడని టాక్. ప్రభాస్ సినిమాలకు పాన్ వరల్డ్ మార్కెట్ ఉండటంతో, భారీ బడ్జెట్‌ను జస్టిఫై చేయగల హీరోగా ఆయనే సరైన ఎంపిక అని భావిస్తున్నారు.





# మెగాస్టార్ తో అనిల్.. ఓ 'గేమ్ ఛేంజర్

మెగాస్టార్ చిరంజీవి – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోయే సినిమా టాలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కామెడీ, మాస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే అనిల్ రావిపూడికి ఇది గోల్డెన్ ఛాన్స్. ఎందుకంటే, చిరంజీవి తన స్టైల్‌లో ఉంటూనే పూర్తిగా అనిల్ మార్క్ కామెడీ, మాస్ యాక్షన్ మిక్స్ చేసిన సినిమా చేయబోతున్నారని టాక్. ముఖ్యంగా, ఈ ప్రాజెక్ట్‌ను కేవలం 90 రోజుల్లో పూర్తి చేయాలనే టార్గెట్ తో రావిపూడి ముందుకెళ్తున్నాడు. ఇది నేటి సినిమా ఇండస్ట్రీలో చాలా అరుదైన పరిస్థితి.అనిల్ రావిపూడికి టాలీవుడ్‌లో చాలా మంచి ట్రాక్ రికార్డ్ ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు పూర్తిగా పాన్ ఇండియా లెవెల్‌లో ట్రై చేయలేదు. కానీ ఈ సినిమా ఆయన కెరీర్‌ను కొత్త దిశలో నడిపించే అవకాశం ఉంది. చిరంజీవి వంటి స్టార్‌తో 90 రోజుల్లో సినిమా పూర్తి చేస్తే, అతని మీద ఇండస్ట్రీలోని పెద్ద హీరోలకు కూడా ఒక కొత్త నమ్మకం వస్తుంది. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్ వంటి పాన్ ఇండియా హీరోలు దర్శకుల ఎంపిక విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నారు. అనిల్ రావిపూడి తన కథల స్పాన్‌ను పెంచుకుంటూ, గ్రాండియర్ సినిమాలను కూడా జెట్ స్పీడ్‌లో ఫినిష్ చేయగలడు అనే పేరు తెచ్చుకుంటే, ఆ రేంజ్ స్టార్స్ కూడా అతనితో పని చేయడానికి ఆసక్తి చూపించే అవకాశం ఉంటుంది. చిరంజీవి సినిమాలు గతంలో ఎక్కువగా లాంగ్ షెడ్యూల్స్‌తో నిర్మితమయ్యాయి. కానీ అనిల్ రావిపూడి సినిమాలు ఎక్కువ రోజులు తీసుకునే ట్రాక్‌లో ఉండవు. అతను తన స్క్రిప్ట్‌ను టార్గెట్ చేసుకున్న సమయానికి పూర్తి చేయడంలో దిట్ట. ఈ సినిమా కూడా అదే ఫార్మాట్‌లో ఉంటే, అది ఇండస్ట్రీకి ఒక సరికొత్త ట్రెండ్ సెట్ చేసేలా ఉంటుంది. గతంలో చాలా సినిమాలు లాంగ్ డ్యూరేషన్ షూటింగ్‌ల కారణంగా విడుదల ఆలస్యమయ్యాయి. కానీ రావిపూడి సినిమా 90 రోజుల్లో ఫినిష్ అయితే, ఫ్యూచర్‌లో స్టార్ హీరోలు కూడా తక్కువ సమయంలో పెద్ద సినిమాలు చేయడానికి ఆసక్తి చూపించే అవకాశముంది. ఈ ప్రాజెక్ట్ అనిల్ రావిపూడి కెరీర్‌లో గేమ్ చెంజింగ్ లాంటిదని చెప్పవచ్చు. ఎందుకంటే, ఇప్పటివరకు ఆయన ఎక్కువగా మాస్, కామెడీ ఎంటర్‌టైనర్స్ చేసినప్పటికీ, ఈసారి మెగాస్టార్‌తో వస్తున్నాడు. చిరు సినిమాలకి ఉండే గ్రాండ్‌నెస్, అనిల్ రావిపూడి సినిమా స్క్రీన్‌ప్లే కలిసి ఒక పవర్‌ఫుల్ కాంబినేషన్‌ను క్రియేట్ చేసే అవకాశముంది., ఈ3, సరిలేరు నీకెవ్వరు, సంక్రాంతికి వస్తున్నాం వంటి చిత్రాలు తన మార్క్‌ను చూపించాయి. కానీ చిరంజీవితో సినిమా అనిల్ రేంజ్‌ను ఒక అడుగు ముందుకు తీసుకెళ్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ సినిమా సంక్రాంతి 2026కి రెడీ అవుతుందని ఇప్పటికే అధికారికంగా అనౌన్స్ అయ్యింది. సంక్రాంతి బరిలో ఈ సినిమా భారీ హిట్ కొడితే, అనిల్ రావిపూడి కెరీర్ మరింత బలపడుతుంది. చిరంజీవికి కూడా మాస్ ప్లస్ కామెడీ మిక్స్ ఉన్న సినిమాలే ఎక్కువగా వర్కౌట్ అవుతాయి. ఇది హిట్ అయితే, భవిష్యత్తులో చిరు కూడా మరిన్ని లైట్‌హార్టెడ్ ఎంటర్‌టైనర్స్‌పై దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఇక ఈ ప్రాజెక్టు తో అనిల్ ఇండస్ట్రీలో గేమ్ ఛేంజర్ గా నిలుస్తాడో లేదో చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**